కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 31, ఆగస్టు 2026 16 పేజీలు



నీట్‌పీజీ పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

పెద్దపల్లి పట్టణంలో నీట్‌పీజీ పరీక్షల సందర్శ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త
నీట్‌పీజీ పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట

నల్ల బంగారు నేలలో ..

మారిన బతుకులు!

బొగ్గు బావుల నుంచి ఆధునిక జీవనశైలికి...



సింగరేణి కార్మిక కుటుంబాల ప్రస్థానం

ఒకప్పుడు కాయకష్టం..

నేడు సాంకేతికతతో సులువైన పని

క్వార్టర్ నుంచి సొంతింటి దాకా..

పిల్లల చదువుల్లోనూ కొత్త వెలుగు

ఆదాయం పెరిగింది.. ఆలోచనా విధానం మారింది..

మెరుగైన జీవన ప్రమాణం



గోదావరిఖని, ప్రభాత వార్త:
ఒకప్పుడు తెల్లవారుజామునే గని దారిపట్టేవారు.. చేతిలో పార, గునపం.. ఒంటినిండా బొగ్గు దుమ్ము.. ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందో తెలియని పరిస్థితి. గని నుంచి బయటకు వచ్చిన తర్వాతే కుటుంబాన్ని కలుస్తామనే భరోసా. చిన్న క్వార్టర్.. పరిమిత ఆదాయం.. పిల్లల చదువులపై ఎన్నో ఆంక్షలు. ఇదీ ఒకప్పటి సింగరేణి కార్మికుడి జీవన చిత్రం.కాలం మారింది.. గనుల్లోకి యంత్రాలు వచ్చాయి.. కార్మికుల చేతుల్లో సాంకేతికత చేరింది. వేతనాలు, ఆర్థిక ప్రయోజనాలు పెరిగాయి. పిల్లల చదువులపై తల్లిదండ్రుల ఆలోచనలు మారాయి. సొంత ఇళ్లు, వాహనాలు, ఆధునిక గృహోపకరణాలు సాధారణమయ్యాయి. బొగ్గు గనుల్లో కష్టంతో నిండిన జీవితాల నుంచి సింగరేణి కార్మిక కుటుంబాలు ఆధునిక జీవన ప్రమాణాల వైపు గణనీయంగా అడుగులు వేశాయి. పార.. గునపం నుంచి యంత్రాల దాకా గతంలో భూగర్భ గనుల్లో శారీరక శ్రమే ప్రధాన ఆధారం. బొగ్గును వెలికితీయడానికి గంటల తరబడి శ్రమించాల్సి వచ్చేది. పని ప్రదేశాల్లో ప్రమాదాల ముప్పు కూడా ఎక్కువగానే ఉండేది. ఆధునిక యంత్రాల రాకతో పరిస్థితి క్రమంగా మారింది.



హుజురాబాద్‌లో భారీగా రేషన్ బియ్యం దందా

గుట్టు రట్టు

340 టన్నులు సీజ్

తిరుమల ఇండస్ట్రీస్‌లో టాస్క్‌ఫోర్స్ దాడులు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:
పేదల ఆకలి తీర్చాల్సిన రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్న భారీ దందాను అధికారులు బట్టబయలు చేశారు. హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామంలోని శ్రీతిరుమల ఇండస్ట్రీస్‌శ్రీ రైస్ మిల్లుపై సివిల్ సప్లైస్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు, సివిల్ సప్లై అధికారులు ఆదివారం తెల్లవారుజామున 5 గంటలకు ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో మిల్లులో అక్రమంగా



చికిత్స విఫలం... మృతికి పరిహారం

వైద్యుల నిర్లక్ష్యంతో రోగుల మృతి

వైద్యం వికటించి ప్రాణాలు గాలిలోకి

కుటుంబీకులతో రాజీకి వైద్యుల యత్నాలు

సెటిల్మెంట్ తో వివాదాలకు మేనేజ్మెంట్ తెర

పట్టించుకోని జిల్లా అధికార యంత్రాంగం

కరీంనగర్ హెల్త్, ప్రభాతవార్త:
గత కొన్ని రోజుల క్రితం ముప్పై సంపత్సరాల యువకుడు కడుపు నొప్పితో కరీంనగర్ లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చేరాడు. నడుచుకుంటూ వచ్చి ఆసుపత్రిలో చేరి, చికిత్స పొందుతున్న రెండవ రోజు ప్రాణం లేని విగత జీవిగా మిగిలాడు. గర్భ సంచిలో ఇన్ఫెక్షన్ తో బాధపడుతున్న ఒక మహిళ పట్టణంలోని గైనకాలజీ ఆసుపత్రిలో చేరి, సర్జరీ పూర్తయిన అనంతరం ప్రాణం విడిచింది. సాధారణంగా నడుచుకుంటూ ఆసుపత్రికి వచ్చి చేరి, చికిత్స అనంతరం ప్రాణం లేని శవంగా మిగిలిపోయింది. మూడు నెలల పసికందు విపరీతంగా గుక్కపెట్టి ఏడుస్తున్నాడని, తల్లిదండ్రులు పీడియాట్రిక్ ఆసుపత్రిలో

నల్ల బంగారు నేలలో మారిన బతుకులు!

మొదటి పేజీ తరువాయి..

భారీ యంత్రాలు, క్రేన్లు, ఇతర సాంకేతిక పరికరాల వినియోగంతో కాయకష్టం కొంతమేర తగ్గింది. ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టుల విస్తరణతోనూ పని విధానాల్లో మార్పులు వచ్చాయి.జీతం చేతికి.. సొంతింటి దాకా.... సంస్థ ఆర్థికంగా పురోగమిం చడంతో కార్మి కులకు లభించే వేతనాలు, బోనస్‌లు, లాభాల వాటా వంటి ప్రయోజనాలు కుటుంబాల ఆర్థిక స్థితిగతులను మార్చాయి. గతంలో చిన్న క్వార్టర్ లేదా అద్దె ఇంటితో సరిపెట్టుకున్న కుటుంబాలు ఇప్పుడు సొంత స్థలాలు, ఇళ్ల కొనుగోలు చేసే స్థాయికి ఎదిగాయి. ద్విచక్రవాహనాల నుంచి కార్ల దాకా కొనుగోలు చేసే సామర్థం పెరిగింది.అయితే పెరిగిన ఆదాయం కేవలం వస్తు వినియోగానికే పరిమితం కాలేదు. పిల్లల భవిష్యత్తుపై పెట్టుబడిగా మారింది.మా పిల్లలు గనిలోకి రావద్దు!....ఒకప్పుడు తండ్రి పనిచేసిన గనిలోనే కుమారుడు ఉద్యోగం పొందడం గర్వంగా భావించేవారు. ఇప్పుడు పరిస్థితి మారింది. 'మా పిల్లలు ఉన్నత చదువులు చదవాలి' అనే ఆకాంక్ష కార్మిక కుటుంబాల్లో బలపడింది. ఇంజినీరింగ్, వైద్యంతో పాటు ఇతర వృత్తి విద్యల వైపు పిల్లలను పంపుతున్నారు. హైదరాబాద్ వంటి నగరాల్లో చదివించే స్థోమత పెరిగింది. కార్మిక కుటుంబాల్లో విద్యపై పెరిగిన అవగాహన సామాజిక మార్పుకు బాటలు వేసింది. క్వార్టర్‌లోనూ పట్టణ జీవితం.... ఒకప్పుడు కాలనీల్లో సాయంత్రం అయ్యిందంటే పిల్లల ఆటలు, కుటుంబాల కబుర్లతోనే సందడి కనిపించేది. ఇప్పుడు అదే ఇళ్లలో స్మార్ట్‌ఫోన్లు, ఇంటర్నెట్, ఆధునిక గృహోపకరణాలు చోటుచేసుకున్నాయి. సమాచార ప్రపంచం ప్రతి కార్మిక కుటుంబం గడప దాటింది. జీవనశైలి పట్టణీకరణ వైపు మళ్లింది.ఆరోగ్యంపై పెరిగిన శ్ర....పని భద్రతతో పాటు ఆరోగ్యంపై కూడా కార్మికుల్లో అవగాహన పెరిగింది. సంస్థ వైద్య సదుపాయాలను వినియోగించుకోవడం, ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం వంటి అలవాట్లు పెరిగాయి. యోగా, క్రీడలు, వ్యాయామ కార్యక్రమాలపై ఆసక్తి పెరుగుతోంది. కుటుంబ భద్రత కోసం ప్రమాద బీమా వంటి రక్షణ సదుపాయాల ప్రాధాన్యాన్ని కూడా కార్మికులు గుర్తిస్తున్నారు.మారిన జీవితం.. మిగిలిన సమస్యలు....జీవన ప్రమాణాలు మెరుగుపడినా సవాళ్లు పూర్తిగా తొలగిపోలేదు. భూగర్భ గనుల్లో పనిచేసే కొందరు కార్మికులకు వృత్తిపరమైన ఆరోగ్య సమస్యలు ఇప్పటికీ ఎదురవుతున్నాయి. పదవీ విరమణ అనంతరం పెన్షన్, వైద్య సదుపాయాల విషయంలోనూ సమస్యలు ఉన్నాయని కార్మిక వర్గాలు చెబుతున్నాయి. పెరిగిన జీవన ప్రమాణాలకు అనుగుణంగా భవిష్యత్ భద్రత మరింత బలపడాల్సిన అవసరం ఉంది.బొగ్గు నల్లగా.. బతుకులు వెలుగుగా.....సింగరేణి గనుల్లో వెలికితీసే బొగ్గు నల్లగా కనిపించొచ్చు. కానీ అదే 'నల్లబంగారం' వేలాది కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపింది. కాయకష్టం నుంచి సాంకేతికతకు.. క్వార్టర్ నుంచి సొంతింటికి.. పరిమిత చదువుల నుంచి ఉన్నత విద్యకు.. సంప్రదాయ జీవన విధానం నుంచి ఆధునిక జీవనశైలికి సింగరేణి కార్మిక కుటుంబాల ప్రస్థానం సాగింది. కాలం మారుతున్న కొద్దీ కార్మికుడి చేతిలోని పనిముట్టు మాత్రమే కాదు.. అతని కుటుంబం చూసే భవిష్యత్తు కూడా మారింది. ఇదే నల్లబంగారు క్షేత్రంలో చోటుచేసుకున్న అసలైన సామాజిక పరివర్తన....



నీట్‌పీజీ పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు

మొదటి పేజీ తరువాయి..

భద్రతా ఏర్పాట్లు చేసినట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ఆదివారం పెద్దపల్లి పట్టణంలో నీటిపీజీ 2026 పరీక్షల సందర్భంగా ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని పెద్దపల్లి డీసీపీ బి.రాంరెడ్డితో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ, పెద్దపల్లి జోన్ పరిధిలోని మూడు పరీక్షా కేంద్రాల్లో నీట్ పీజీ పరీక్ష నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పెద్దపల్లి మండలం పెద్దకల్వలలోని మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల, పెద్దపల్లిలోని బండారికుంట సమీపంలోని ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల, రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తు, భద్రతా ఏర్పాట్లను పరిశీలించి, పరీక్షకు హాజరైన అభ్యర్థుల సంఖ్య, భద్రతా ఏర్పాట్ల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నట్లు వెల్లడించారు. అలాగే పరీక్షలు ముగిసిన అనంతరం ప్రశ్నపత్రాలు, ఇతర పరీక్షా సామగ్రిని సురక్షితంగా తరలించే విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు పలు సూచనలు చేశామని చెప్పారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ట్రాఫిక్ నిర్వహణతో పాటు పటిష్ఠమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని, పరీక్షలు ముగిసిన అనంతరం ప్రశ్నపత్రాలు, ఇతర పరీక్షా సామగ్రిని సురక్షితంగా గమ్యస్థానాలకు తరలించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం అన్ని పరీక్షా కేంద్రాల్లో ప్రశాంత వాతావరణం నెలకొని ఉందని, అభ్యర్థులు ఎలాంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని కోరారు.

హుజూరాబాద్‌లో భారీగా రేషన్ బియ్యం దందా గుట్టురట్టు

మొదటి పేజీ తరువాయి..

నిల్వ ఉంచిన సుమారు 340 టన్నుల పీడీఎస్ రేషన్ బియ్యాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. మిల్లు యజమాని ఉపేందర్‌కు సమీప బంధువైన శీల శీను అనే వ్యాపారి ఈ అక్రమ దందాకు సూత్రధారిగా వ్యవహరిస్తున్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది. జమ్మికుంట, ఇల్లంతకుంట, హుజూరాబాద్ మండలాల్లోని రేషన్ డీలర్లు, చిన్న వ్యాపారుల నుంచి తక్కువ ధరకు బియ్యాన్ని సేకరించి తిరుమల ఇండస్ట్రీస్‌కు తరలిస్తున్నట్లు తేలింది. ఇప్పల నర్సింగాపూర్ గ్రామ డీలర్ నుంచి కూడా బియ్యం తీసుకొచ్చినట్లు ట్రాలీ డ్రైవర్ తిరుపతి సురేష్ అధికారుల విచారణలో వెల్లడించాడు. సేకరించిన రేషన్ బియ్యాన్ని మిల్లులో రీసైక్లింగ్ చేసి, కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) కింద ప్రభుత్వానికి లెక్క చూపిస్తూ భారీ మోసానికి పాల్పడుతున్నట్లు అధికారులు నిర్ధారించారు.

రెండు ట్రాలీలు సీజ్... ఇద్దరు అదుపులో...

తనిఖీల సమయంలో పరదాలు కప్పి మిల్లుకు తరలిస్తున్న సుమారు 50 క్వింటాళ్ల రేషన్ బియ్యంతో రెండు ట్రాలీలను అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ట్రాలీ డ్రైవర్లు తిరుపతి సురేష్, అంగిడి తిరుపతిలను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఘటనా స్థలంలో బియ్యం నమూనాలను సేకరించిన అధికారులు ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. ఈ దందాలో ప్రమేయం ఉన్న రేషన్ డీలర్లు, వ్యాపారి శీల శీను, మిల్లు యజమాని ఉపేందర్‌పై కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు. లోతుగా విచారిస్తే మరిన్ని అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని టాస్క్‌ఫోర్స్ అధికారులు వెల్లడించారు.

అధికారుల ఉదాసీనతపై ప్రజల ఆగ్రహం....

తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లై శాఖ అధికారుల ఉదాసీన వైఖరి, జిల్లా అధికారులకు, రైస్ మిల్లర్లకు మధ్య ఉన్న ఆర్థిక లావాదేవీల మూలంగా హుజూరాబాద్ సబ్ డివిజన్ పరిధిలో రేషన్ బియ్యం దందా విచ్చలవిడిగా సాగుతోంది. సంవత్సరాల తరబడి అనేక రైస్ మిల్లులలో సీఎంఆర్ రైస్ తో పాటు, గ్రామాలు, డీలర్ల వద్ద నుండి దొంగచాటుగా సేకరించిన రేషన్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేస్తున్నారు. ఆ బియ్యాన్ని కొత్త సంచుల్లో నింపి, సర్కారు బియ్యాన్నే తిరిగి సర్కారుకు అంటగడుతూ మిల్లర్లు కోట్లాది రూపాయలు కొల్లగొడుతున్నారు.

ఈ ప్రాంత రైస్ మిల్లర్లపై జిల్లా అధికారులు చర్యలు తీసుకోకపోవడం వల్లే అక్రమాలు యథేచ్ఛగా జరుగుతున్నాయి. ఒకవేళ ఎప్పుడైనా పట్టుబడితే నామమాత్రంగా 6ఏ కేసులు నమోదు చేసి, లక్షలాది రూపాయలు దండుకొని చేతులు దులుపుకుంటున్నారే తప్ప ఇంతవరకు కఠినమైన చర్యలు తీసుకోవడం లేదు. అధికారుల నిరక్ష్యంతో ఈ దందా హుజూరాబాద్ లో మూడు పువ్వులు, ఆరు కాయలుగా విరాజిల్లుతోంది. జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, ఈ అక్రమాలకు పాల్పడుతున్న రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు తీవ్రంగా డిమాండ్ చేస్తున్నారు.

చికిత్స విఫలం... మృతికి పరిహారం

మొదటి పేజీ తరువాయి..

చేర్పించి చికిత్స చేయించగా, మరుసటి రోజు ఊపిరి ఆగిపోయి కనిపించాడు. ప్రాణం లేని ముద్దను చూసి తల్లిదండ్రులు బోరుమన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు ఆసుపత్రులలో నిత్యం కంటికి కనిపించే సంఘటనలు కోకొల్లలు. రోగి ఆసుపత్రిలో చేరుతున్న తరుణంలో ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యాలు, డాక్టర్ లు లాభాపెక్షతో రోగి వద్ద నుంచి డబ్బులు వసూలు చేసేందుకు, రోగి పరిస్థితిని అంచనా వేయకుండానే ఆసుపత్రిలో చేర్పించుకుంటు న్నారు. రోగి అనారోగ్య తీవ్రతను పరిశీలించ కుండా, సదరు వ్యాధికి తమ ఆసుపత్రిలో అందించే చికిత్సకు సంబంధించిన సౌకర్యాలు ఉన్నాయా, లేదా అనే విషయాన్ని గమనించకుండా ఆసుపత్రిలో అడ్మిట్ చేసుకుంటున్నారు. మరి కొన్ని సందర్భాలలో సదరు వైద్యానికి సంబంధించిన డాక్టర్ లు వారి ఆసుపత్రిలో లేకపోయినప్పటికీ కూడా, యాజమాన్యం మాత్రం వారి చాకచక్యంతో రోగితో, కుటుంబ సభ్యులకు వైద్యం చేసి, వ్యాధి నయం చేయగలమనే నమ్మకాన్ని కల్పిస్తున్నారు. వైద్యుల నిరక్ష్యంతో రోగుల మృతి రోగిని ఆసు పత్రిలో అడ్మిట్



చేసుకున్న అనంతరం చికిత్స లేదా సర్జరీ చేస్తున్న తరుణంలో డాక్టర్ ల నిరక్ష్యం వల్ల లేదా సిబ్బంది నిరక్ష్యం వల్ల రోగులు ప్రాణాలు విడుస్తున్నారు. అత్యవసర పరిస్థితులలో లేదా సర్జరీ అనంతరం అందించాల్సిన సౌకర్యాలు లేకపోవడం వల్ల కూడా రోగులు మృతి చెందుతున్నారు. ఆసుపత్రిలో కచ్చితంగా ఉండాల్సిన వసతులు ఏర్పాటు చేయకపోవడం ప్రైవేట్ ఆసుపత్రుల యాజమా న్యాల నిరక్ష్యానికి నిదర్శనం అని ప్రజా సంఘాలు వాపోతున్నాయి. వైద్యం వికటించి పోతున్న ప్రాణాలు రోగికి కావలసిన చికిత్స చేయగలిగిన స్పెషలిస్ట్ డాక్టర్ లు ప్రైవేట్ హాస్పిటల్స్ లలో లేకపోయినప్పటికీ ఆసుపత్రి యాజమాన్యాలు రోగులను అడ్మిట్ చేసుకొని, చికిత్స చేయడం వల్ల, వైద్యం వికటించి కూడా ప్రాణాలు కోల్పోతున్నారు. కొన్ని సందర్భాల లో నైపుణ్యం కలిగిన సిబ్బంది లేకపోవడం వల్ల కూడా రోగుల ప్రాణాలు పోతున్నాయి. కుటుంబీ కులతో రాజీకి వైద్యుల యత్నాలు పేషంట్ మృతి చెందిన అనంతరం రోగి కుటుంబ సభ్యులు, బంధు వులు ఆందోళనకు దిగుతున్నారు. మరి కొన్ని సందర్భాలలో ప్రజా సంఘాల సహకారంతో ధర్నాలు, రాస్తా రోకోలు చేస్తున్నారు.



ఆసుపత్రిలో వైద్యం వికటించి రోగి మృతి చెందిన సంఘటన బయటకు రాకుండా ఉండేందుకు, ఆసుపత్రి యాజమాన్యాలు లేదా వారి తరపున ప్రతినిధులు రోగి బంధువులతో రాజీకి యత్నా లు మొదలు పెడుతున్నారు. అవసరమైతే పోలీసులను కూడా రంగంలోకి దింపుతున్నారు. సెటిల్మెంట్ తో వివాదాలకు మేనేజ్మెంట్ తె కుటుంబ సభ్యులు మృతి చెందిన బాధలో కుటుంబీకులు రోదిస్తూ ఉంటే, వారి తరుపున బంధువులలో ఒకరిని ఆస్పత్రి యాజమాన్యం మచ్చిక చేసుకుని సెటిల్మెంట్ కు పిలుస్తున్నారు.

జరిగిన సంఘటన విషయం బయటకు రాకుండా ఉండేందుకు, పోలీసులకు, అధికారులకు ఫిర్యాదు చేయకుండా ఉండేందుకు రోగి కుటుంబీకులకు డబ్బులు ఇచ్చేందుకు సెటిల్మెంట్ మాట్లాడుతున్నారు. సెటిల్మెంట్ తో మేనేజ్మెంట్ మేనేజ్ చేస్తున్నారు. పట్టించుకోని జిల్లా అధికార యంత్రాంగం ప్రతిరోజు ప్రైవేటు ఆసుపత్రులలో ఇలాంటి సంఘటనలు జరుగుతున్నప్పటికీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గాని, జిల్లా కలెక్టర్ గాని, పట్టించుకున్న సంద ర్భాలు లేవు. ఇదే అదునుగా ప్రైవేట్ ఆసుపత్రులు ఇష్టారాజ్యంగా వ్యవహా రిస్తున్నాయి. ఇప్పటికైనా అధికార యంత్రం ప్రైవేట్ ఆసుపత్రులపై నిరంతర పర్యవేక్షణ జరపాలని ప్రజలు కోరుకుంటున్నారు.

ఆపదలో నేనున్నానంటూ.. బాధితులకు ఎమ్మెల్యే సత్యం బాసట

-రోడ్డు ప్రమాద విషయం తెలియగానే
ఆసుపత్రికి చేరుకుని పరామర్శ..
-క్షతగాత్రులకు మెరుగైన వైద్యం కోసం కలెక్టర్‌కు విజ్ఞప్తి
-మృతురాలి కుటుంబానికి పరిహారం అందించాలని సీఎంఓకు ఫోన్..
-ఎమ్మెల్యే విజ్ఞప్తిపై వెంటనే స్పందించిన కలెక్టర్..
-బాధితులకు ప్రత్యేక వైద్య సేవలు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :





ఆపదలో ఉన్న ప్రజలకు తాను అండగా ఉంటానని చొప్పదండి ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డా. మేడిపల్లి సత్యం మరోసారి చాటుకున్నారు. రోడ్డు ప్రమాదం జరిగిన విషయం తెలియగానే ఏమాత్రం ఆలస్యం చేయకుండా స్పందించి ఆసుపత్రికి చేరుకుని క్షతగాత్రులను పరామర్శించారు. బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పడంతో పాటు మెరుగైన వైద్యం, ప్రభుత్వ సహాయం అందేలా అధికారులను అప్రమత్తం చేశారు.కరీంనగర్ జిల్లా గంగాధర మండలం మంగంపేట గ్రామం బీసీ కాలనీకి చెందిన రైతు కూలీలు ఆదివారం పత్తి చేనులో వ్యవసాయ పనులకు ఆటోలో వెళ్తుండగా గంగాధర-కరీంనగర్ ప్రధాన రహదారిపై ర్యాకం లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ సమీపంలో ప్రమాదం చోటుచేసుకుంది. వెనుక నుంచి వచ్చిన కోళ్ల వ్యాన్ ఆటోను ఢీకొనడంతో పలువురు గాయపడ్డారు.ఈ ప్రమాదంలో లింగాల దేవమ్మ (55) తీవ్రంగా గాయపడి ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందారు. మరో బాధితురాలి పరిస్థితి విషమంగా ఉండటంతో కరీంనగర్‌లోని మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు.ప్రమాద విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం వెంటనే సివిల్ ఆసుపత్రికి చేరుకుని క్షతగాత్రులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మెరుగైన వైద్య సేవలు, అవసరమైన ప్రత్యేక చికిత్స అందించాలని జిల్లా కలెక్టర్‌కు ఫోన్ ద్వారా సూచించారు.ఎమ్మెల్యే సూచనలపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి సంబంధిత వైద్యాధికారులతో మాట్లాడారు. క్షతగాత్రులకు అత్యుత్తమ వైద్య సహాయం అందించాలని, వారి ఆరోగ్య పరిస్థితిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.అదేవిధంగా మృతురాలు లింగాల దేవమ్మ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరఫున పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ సీఎంఓ కార్యాలయానికి ఫోన్ చేసి విజ్ఞప్తి చేశారు. ఆపద సమయంలో ప్రభుత్వం బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తుందని భరోసా కల్పించారు.ప్రజలకు ఏ కష్టం వచ్చినా వెంటనే స్పందిస్తూ, బాధితులకు అవసరమైన సహాయం అందేలా అధికార యంత్రాంగాన్ని సమన్వయం చేయడంలో ఎమ్మెల్యే సత్యం చూపిన చొరవ స్థానికంగా ప్రశంసలు అందుకుంటోంది. ప్రమాదం జరిగిన వెంటనే స్పందించి ఆసుపత్రికి చేరుకోవడం, బాధితులను పరామర్శించడం, మెరుగైన వైద్యం కోసం కలెక్టర్‌ను అప్రమత్తం చేయడం, మృతురాలి కుటుంబానికి పరిహారం కోసం సీఎంఓ స్థాయిలో మాట్లాడటం ద్వారా ప్రజా ప్రతినిధిగా తన బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వర్తించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట మంగంపేట సర్పంచ్ లింగాల లింగయ్య, ఉప సర్పంచ్ నల్ల హనుమంతు, కాంగ్రెస్ నాయకులు బైరిశెట్టి సంపత్ తదితరులు ఉన్నారు.

వికలాంగులపై బిఆర్ఎస్‌కు ఇంత ప్రేమ ఎందుకు

బీఆర్ఎస్ మ్యానిఫెస్టో హామీల్లో ఒక్కటైనా అమలు చేశారా?
దివ్యాంగుల సమావేశం పెట్టి హరీశ్‌రావు పచ్చి అబద్ధాలు మాట్లాడారు..
మా పాలనపై చర్చకు సిద్ధం"సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

దివ్యాంగులపైబీఆర్ఎస్ నేతలకు ఇప్పుడు గుర్తొచ్చిందాగత పది సంవత్సరాల పాలనలో ఎందుకు దివ్యాంగులను మరిచిపోయారని అని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ప్రశ్నించారు. 2014, 2018, ఎన్నికల మ్యానిఫెస్టోల్లో దివ్యాంగులకు ఇచ్చిన హామీల్లో ఒక్కటైనా పూర్తిస్థాయిలో నెరవేర్చకుండా.. అధికారం కోల్పోయిన తర్వాత దివ్యాంగుల సంక్షేమంపై బీఆర్ఎస్ నేతలు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు.ఆదివారం సీఎల్పీ మీడియా సెంటర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. దివ్యాంగుల సమావేశం ఏర్పాటు చేసి మాజీ మంత్రి హరీశ్‌రావు పచ్చి అబద్ధాలు మాట్లాడారని తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డిని ఏకవచనంతో సంబోధిస్తూ విమర్శలు చేయడాన్ని తప్పుబట్టారు. దివ్యాంగులను బలవంతంగా సమావేశానికి తీసుకువచ్చి రాజకీయ ప్రసంగాలు వినిపించడం సరికాదన్నారు.దివ్యాంగుల సమస్యలపై మాట్లాడాలంటే ఆధారాలతో మాట్లాడాలి. రాజకీయ ప్రయోజనాల కోసం వారిని ఉపయోగించుకోవడం సరికాదు. హరీశ్‌రావు చేసిన విమర్శలను తీవ్రంగా ఖండిస్తున్నాం" అని మంత్రి అడ్లూరి స్పష్టం చేశారు.



పదేళ్లలో దివ్యాంగుల కోసం ఏం చేశారు?

బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో దివ్యాంగుల సంక్షేమంపై ఏనాడైనా సమగ్రంగా ఆలోచించారా అని మంత్రి ప్రశ్నించారు. 2014, 2018, 2023 ఎన్నికల మ్యానిఫెస్టోల్లో దివ్యాంగులకు పలు హామీలు ఇచ్చినప్పటికీ.. వాటి అమలుపై బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పలేదన్నారు.అధికారంలో ఉన్నప్పుడు హామీలు ఇచ్చారు. పదేళ్లు గడిచిపోయాయి. ఇప్పుడు అధికారం పోయిన తర్వాత దివ్యాంగులపై ప్రేమ ఒలకబోస్తున్నారు. ఇది ప్రజలను నమ్మించే ప్రయత్నం తప్ప మరొకటి కాదు" అని విమర్శించారు.

రూ.50 కోట్లతో సహాయ పరికరాలు

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దివ్యాంగుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చిందని మంత్రి తెలిపారు. రూ.50 కోట్లతో వాహనాలు, బ్యాటరీ వెహికిల్స్‌తో పాటు వివిధ సహాయ పరికరాలను దివ్యాంగులకు అందించామని చెప్పారు.వచ్చే ఏడాది మరో రూ.50 కోట్లతో సహాయ వాహనాలు, అవసరమైన పరికరాలను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. దివ్యాంగులు స్వయం ఆధారితంగా జీవించేలా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్లలో దివ్యాంగులకు ప్రాధాన్యం

దివ్యాంగులకు గృహ భద్రత కల్పించేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో వారికి ప్రాధాన్యం కల్పించామని మంత్రి అడ్లూరి తెలిపారు. పేదలకు సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు.బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పులపాలు చేసినప్పటికీ.. పేదల కోసం తగిన స్థాయిలో గృహ నిర్మాణం చేపట్టలేదని విమర్శించారు. ఇందుకు భిన్నంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున కేటాయించిందన్నారు.కేటీఆర్, హరీశ్‌రావు గుండె మీద చేయి వేసుకుని చెప్పాలి.. మీ పదేళ్ల పాలనలో పేదలకు ఎన్ని ఇళ్లు కట్టించారు? మా ప్రభుత్వం ఎన్ని ఇళ్లు కేటాయించింది?" అని మంత్రి ప్రశ్నించారు.

పింఛన్లపై స్పష్టమైన హామీ

దివ్యాంగులకు పింఛన్ల విషయంలో ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. కొత్తగా అర్హులైన దివ్యాంగులకు పింఛన్లు మంజూరు చేస్తున్నామని చెప్పారు.దివ్యాంగులకు రూ.6,000 పింఛన్ అందించాలన్న ప్రభుత్వ నిబద్ధతలో ఎలాంటి మార్పు లేదన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, ఆర్థిక వనరుల సమీకరణ కారణంగా పింఛన్ల పెంపులో కొంత ఆలస్యం జరుగుతోందని తెలిపారు.

పూర్తి అంగవైకల్యంతో పుట్టే చిన్నారులకు 'బాల్ భరోసా'

పూర్తి అంగవైకల్యంతో జన్మించే చిన్నారులకు అవసరమైన వైద్య సేవలను అందించేందుకు 'బాల్ భరోసా' పథకం ద్వారా ప్రభుత్వమే పూర్తి వ్యయాన్ని భరిస్తూ వైద్యం అందిస్తోందని మంత్రి తెలిపారు. చిన్నారుల ఆరోగ్యం, భవిష్యత్తు విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందన్నారు.

దివ్యాంగులకు ఉచిత ఆర్టీసీ ప్రయాణంపై చర్చలు

దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే అంశంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చిస్తున్నామని మంత్రి తెలిపారు. సాధ్యాసాధ్యాలను పరిశీలించి దివ్యాంగులకు మరింత ప్రయోజనం కలిగించే నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

నేరాలు-దారుణాలు

డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు టాబ్లెట్ల విక్రయం

-మెడికల్ షాప్ సీజ్, యజమాని అరెస్ట్

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :



డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు బిళ్ళలు (టాబ్లెట్లు) విక్రయిస్తున్న మెడికల్ షాపుపై డ్రగ్ ఇన్‌స్పెక్టర్ దాడి చేసి షాపును సీజ్ చేయగా, నిందరు మెడికల్ షాపు యజమానిని కరీంనగర్ రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఈ నెల 28న కరీంనగర్ రూరల్ పోలీసులు డ్రగ్స్, హాష్ ఆయిల్, గంజాయిని స్వాధీనం చేసుకుని తొమ్మిది మందిని అరెస్ట్ చేశారు. వారిని విచారించగా, జగిత్యాలకు చెందిన నితిన్ అనే నిందితుడు కరీంనగర్‌లోని బ్యాంక్‌లైన్ సమీపంలో ఉన్న శ్రీఆరోగ్య ఫార్మసీశ్రీ యజమాని కొమ్మ రాముతో పరిచయం పెంచుకున్నట్లు తేలింది. ఎలాంటి డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా అధిక ధరలకు శ్రీటపాల్50శ్రీ తదితర మత్తు టాబ్లెట్లను రాము వద్ద నుంచి కొనుగోలు చేసి, వాటిని నీటిలో కరిగించి సిరింజీల ద్వారా శరీరంలోకి ఎక్కించుకుని మత్తుకు అలవాటు పడినట్లు నిందితులు ఒప్పుకున్నారు.ఈ సమాచారం ఆధారంగా కరీంనగర్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ శ్రావణ్ కుమార్ ఆగస్టు 29న ఆరోగ్య ఫార్మసీలో తనిఖీలు చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు అమ్మడం, రిజిస్టర్లలో సరిగ్గా నమోదు చేయకపోవడంతో షాపును సీజ్ చేశారు.ఆగస్టు 30 ఉదయం పోలీసులు మెడికల్ షాపు యజమాని కొమ్మ రామును అదుపులోకి తీసుకుని విచారించారు. ఎక్కువ డబ్బు సంపాదించే ఆశతోనే ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు బిళ్ళలు అమ్మినట్లు రాము అంగీకరించడంతో, పంచుల సమక్షంలో అరెస్ట్ మెమో జారీ చేశారు. స్వాధీనం చేసుకున్న టాబ్లెట్లు, సిరింజీలను పరిశీలన కోసం డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌కు పంపినట్లు, ఆయన నివేదిక వచ్చిన తర్వాత కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేస్తామని కరీంనగర్ రూరల్ సి ఐ నిరంజన్ రెడ్డి తెలిపారు.

ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి

గంగాధర,ప్రభాతవార్త:



గంగాధర మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన ఆడెపు మురళి తండ్రి రామస్వామి, వయస్సు 47 సంరాలు, ఆదివారం తెల్లవారు జామున కాలకృత్యాలు తీర్చుకోవడానికి బూరుగుపల్లి గ్రామ చెరువు వద్దకు వెళ్లాడు.ఈ క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి చెరువులో పడిపోయాడు. ఈత రాకపోవడంతో నీటిలో మునిగి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని బయటకు తీశారు.మృతుడి భార్య ఆడెపు సరళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు గంగాధర ఎస్సై వంశీకృష్ణ తెలిపారు.

గుడుంబా విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

8 లీటర్ల సరుకు స్వాధీనం

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త: జగిత్యాల మండలం రూరల్ పొలాస గ్రామ సమీపంలో అక్రమంగా గుడుంబా తరలిస్తూ విక్రయిస్తున్న ఒక వ్యక్తిని పోలీసులు అదుపులో తీసుకున్నారు.ఎస్ఐ ఆర్.ఉమా సాగర్ తెలిపిన వివరాల ప్రకా రం ఆదివారం ఉదయం సుమారు ఏడు గంటల ప్రాంతంలో పొలాస బస్టాప్ వద్ద పోలీసులు తనిఖీలు చేపట్టారు.ఈ తనిఖీల్లో ధర్మారం గ్రామానికి చెందిన పరుమాల లచ్చన్న వద్ద అక్రమంగా విక్రయించేందుకు ఉంచిన 33 ప్యాకెట్ల గుడుంబా మొత్తం 8 లీటర్లు లభించింది.దీంతో సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసి,గుడుంబాను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.పరిసర ప్రాంతాల్లో ఎవరైనా అక్రమంగా గుడుంబా తయారు చేసినా,నిల్వ ఉంచినా లేదా అమ్మకాలు జరిపినా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు,వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని ఎస్.ఐ తెలిపారు.



మేడిపల్లి, భీమారం మండల పెరుక యూత్ కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

మేడిపల్లి, ప్రభాతవార్త :



మేడిపల్లి మండల పెరుక యూత్ కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా యూత్ అధ్యక్షుడు మీన వేణుగోపాల్ ఆధ్వర్యంలో మేడిపల్లి మండల యూత్ కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. మండల యూత్ అధ్యక్షుడిగా బొద్దు అరవింద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ సెక్రటరీ పయ్యావుల మహేష్, మేడిపల్లి మాజీ మండల అధ్యక్షుడు కట్ట విష్ణువర్ధన్, జిల్లా ఉపాధ్యక్షులు దానిశెట్టి రాజన్న, మంచాల రమేష్, సివిల్ కానిస్టేబుల్ సందెల మహేష్, కానిస్టేబుల్ సందెల గణేష్, లింగాల అభిలాష్, కోటే మహేందర్, దానిశెట్టి కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

భీమారంలో..



భీమారం మండల యూత్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఆదివారం ఎన్నుకున్నారు. భీమారం మండల యూత్ అధ్యక్షుడు బొద్దు శేఖర్, ఉపాధ్యక్షుడు కారికూరి సత్యపాల్ నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ సెక్రెటరీ పయ్యావుల మహేష్, మేడిపల్లి మాజీ మండల అధ్యక్షుడు కట్ట విష్ణువర్ధన్, వెంకట్రావుపేట్ సర్పంచ్ కానుగంటి శ్రీనివాస్, బొద్దు మల్లేశం, కానుగంటి శ్రీను, కట్ట శేఖర్, అల్లం నాగయ్య, మైదం గంగ శేఖర్, మైదం మల్లేశం, కానుగంటి భూమేష్, కానుగంటి రనిల్, మైదం రాజశేఖర్,చీపిరిచెట్టి రమేష్, అల్లం భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాలకు అడ్డాగా మారుతున్న ముస్తాబాద్ కూరగాయల సంత

సంతను వేరే చోటుకు మార్చాలని స్థానికుల డిమాండ్

ముస్తాబాద్ ప్రభాతవార్త:



ముస్తాబాద్ మండల మేజర్ గ్రామ పంచాయతీ ఎదురుగా లారీ,ఎక్సెల్ ను ఢీకొన్న ఘటనలో మండల కేంద్రానికి చెందిన డబ్బేడ రాములుకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రతి ఆదివారం కూరగాయల సంతను ఏర్పాటు చేయడం ప్రమాదాలకు నెలవుగా మారుతుందనీ స్థానికులు వాపోతున్నారు.రహదారినీ ఒక వైపు మూసి మరో వైపు కూరగాయల సంతను ఏర్పాటు చేయడం వలన ఒకే లైన్ లో,లారీలు,బస్ లు,కార్లు ద్విచక్ర వాహనాలు,కొనుగోలు దారులు రావడము వలన అత్యంత రద్దీగా మారుతుంది.మండలములో అత్యంత రద్దీగల ప్రాంతములో సంతను ఏర్పాటు చేయడం ప్రమాదాలకు అడ్డాగా మారుతోంది.దీనితో ప్రయాణికుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా వుండేలా చర్యలు తీసుకొని కూరగాయల సంతను వేరే చోటుకు మార్చాలని స్థానికులు కోరుతున్నారు.

రైతులకు న్యాయం చేయకపోతే ప్రజా ఉద్యమమే

బూరుగుపల్లి పరమేష్..

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి గ్రామంలో తరతరాలుగా పేద, మధ్యతరగతి రైతులు సాగు చేసుకుంటున్న భూములను కాంగ్రెస్ ప్రభుత్వం బలవంతంగా గుంజుకోవడానికి ప్రయత్నిస్తే చూస్తూ ఊరుకునేది లేదని భారతీయ జనతా పార్టీ వేములవాడ రూరల్ మండల అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ తీవ్రస్థాయిలో హెచ్చరించారు. ప్రభుత్వం చేపడుతున్న భూసేకరణ ప్రయత్నాలను వెంటనే నిలిపివేసి, ఆ భూములను రైతులకే తిరిగి ఇవ్వాలని, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తక్షణమే స్పందించి రైతులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

1970లో అప్పటి భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ హయాంలో మర్రిపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 748లో ఉన్న సుమారు 200 ఎకరాల భూమిని పేద, మధ్యతరగతి కుటుంబాలకు సాగు నిమిత్తం కేటాయించారు. దశాబ్దాలుగా, తరతరాలుగా ఆ భూములను నమ్ముకునే రైతులు తమ స్వేదోదకాలను చిందించి పంటలు పండిస్తూ జీవనం సాగిస్తున్నారని పరమేష్ తెలిపారు.గత బీఆర్ఎస్ (టీఆర్ఎస్) ప్రభుత్వ హయాంలో పాల డైరీ ఏర్పాటు పేరుతో రైతుల నుంచి ఈ భూములను లాక్కునే ప్రయత్నం జరిగినప్పుడు రైతులు తీవ్రంగా నిరసించారు. ఆ సమయంలో రైతులకు మద్దతుగా నిలిచి పోరాటంలో పాల్గొన్న ప్రస్తుత ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి తానే ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన తర్వాత అదే రైతుల భూములను తిరిగి సేకరించే ప్రయత్నాలకు అడ్డుపడకపోవడం తీవ్ర దురదృష్టకరమని విమర్శించారు. అధికారం లేనప్పుడు ఒకలా, వచ్చాక మరోలా ప్రవర్తించడం సరికాదన్నారు. తరతరాలు గా భూములపై ఆధారపడి జీవిస్తున్న పేద రైతుల పొట్టకొట్టే చర్యలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వెంటనే మర్రిపల్లి రైతులతో స్వయంగా సమావేశమై, వారి సమస్యలను విని తగిన న్యాయం చేయాలని కోరారు. రైతులకు న్యాయం జరగని పక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వం పై, స్థానిక ఎమ్మెల్యేపై పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు చేపడతామని స్పష్టం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి తోటా శేఖర్, ఉపాధ్యక్షులు లింగంపల్లి కుంటయ్య, కార్యదర్శి గుమ్మడి శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు లక్కం తిరుపతి, సాగర్ల నరేష్, మారం రాజేందర్, లింగంపల్లి రాజులతో పాటు సీనియర్ నాయకులు చిట్టిపెల్లి రవి కిషోర్, ఆకుల బాబు, గోపు రమేష్, సామోజు గౌతమ్, ఇతర బీజేపీ నాయకులు మరియు మర్రిపల్లి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వేములవాడ రూరల్ కాంగ్రెస్ నూతన కమిటీ ప్రకటన

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



వేములవాడ రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని ఆదివారం అధికారికంగా ప్రకటించారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మరియు పార్టీ జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు సోయినేని కరుణాకర్ ఈ నూతన కమిటీని నియమిస్తూ సభ్యుల పేర్ల జాబితాను విడుదల చేశారు.ఈ నూతన కార్యవర్గంలో ఉపాధ్యక్షులుగా నారెడ్డి సత్యనారాయణరెడ్డి, చెరుకు శంకర్, గట్టు కాశీగౌడ్ నియామకమవ్వగా, ప్రధాన కార్యదర్శులుగా దానే కొమురయ్య, చికోటి అజయ్, మిడిదొడ్డి నరేష్, ఈశ తిమ్మన్న, పొన్నం మల్లేశం, తీగల ఎల్లయ్య, పొట్ల మధు ఎన్నికయ్యారు. అలాగే కార్యదర్శులుగా పండుగ గంగ, రొండి లక్ష్మణ్, ప్యాట విష్ణు, కొమ్ము రాధాకృష్ణ, చిందం లింగయ్య, షేక్ హుస్సేన్, ఉప్పరి వెంకటేష్, మురగం అనిల్ బాధ్యతలు స్వీకరించారు.ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా క్యాతం శారద, గుగులోతు లత, ఎడపల్లి కవిత, ఇరువాల లావణ్య, బొడపట్ల లచ్చవ్వ, గోపు నర్సయ్య, వెలిశాల మల్లేశం, మర్రిపల్లి మల్లేశం ఎంపికయ్యారు. పార్టీ అధికార ప్రతినిధులుగా అడ్డిక జైపాల్‌రెడ్డి, సంగెం వీరారెడ్డి, కోశాధికారిగా చిలుక ప్రభాకర్ నియమితులయ్యారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సోయినేని కరుణాకర్ మాట్లాడుతూ నూతనంగా ఎంపికైన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తూ, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ నిరంతరం కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

వర్షాకాలంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

యువజన సంఘాల జిల్లా అధ్యక్షులు అమిరి శెట్టి భూమిరెడ్డి

బోయిన్‌పల్లి ప్రభాతవార్త: వర్షాకాలంలో రైతులు పంట పొలాలకు వెళ్ళు సమయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని యువజన సంఘాల జిల్లా అధ్యక్షులు అమిరిశెట్టి భూమిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలుపడుతున్న సందర్భంగా పిడుగులు ఉరుములు పడే అవకాశం ఉంటుంది కాబట్టి రైతులు పొలాల దగ్గర్లోని ఇళ్లకు చేరుకొని అక్కడ తల దాచుకోవాలని, చెట్ల కింద ఉండవద్దని సూచించారు.పొలాల వద్ద పాములు వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి జాగ్రత్తగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంటపలువురు యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కోరుట్ల వార్త



షికార్ గంగాధర్ కు ఘన నివాళులు

కోరుట్ల, ప్రభాతవార్త :



వృద్ధుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక నేత సిపిఐ సీనియర్ నాయకుడు షికారి గంగాధర్ ఆశయ సాధనకు కృషి చేద్దామని సిపిఐ నేత ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు, వృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షులు రాచకొండ పెద్ద దేవయ్య తెలిపారు. ఆదివారం రోజున షికారి గంగాధర్ సంతాప సభ సిపిఐ ప్రభాకర్ భవన్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నేతలు మాట్లాడుతూ వృద్ధుల సామాజిక సమస్యల పరిష్కారం కోసం తమకంటూ సంక్షేమ సంఘం ఉండాలని సంఘం ఏర్పాటు చేసి దీర్ఘకాలంగా ఉపాధ్యక్షుడిగా పనిచేస్తూ అనారోగ్యంతో మృతి చెందాడని ఆయన మృతి సంఘానికి కమ్యూనిస్టు పార్టీకి తీరనిలోటన్నారు.ఈ కార్యక్రమంలో కవి రచయిత రాస భూమయ్య, సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు చింతా భూమేశ్వర్,రాడం అశోక్,జాగిలం భూమయ్య, గూడూరి చంద్రకాంత్, తోట రాజ్యం, జాప లింగయ్య, మేకల రాజం, బింగి లక్ష్మి కాంతం, వ్యాపారవేత్త దొడ్డికి కండే శివ, నాగరాజు, షికారి శ్రీనివాస్, షికారి పుష్పలత, వీణ తదితరులు పాల్గొన్నారు.

పాల ధర పెంపుపై నిర్ణయం

కోరుట్ల, ప్రభాతవార్త :



పాడి రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని కోరుట్ల డెయిరీ, మిల్క్ హౌస్ యూనియన్ ఆధ్వర్యంలో పాల ధరను పెంచాలని ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నారు.పశువుల దాణా, పశువుల మేత, వైద్య ఖర్చులు, నిర్వహణ ఖర్చులు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ప్రస్తుత పాల ధరలతో పాడి రైతులకు ఆశించిన స్థాయిలో ఆదాయం లభించడం లేదని యూనియన్ సభ్యులు తెలిపారు.పాడి రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను చర్చించిన అనంతరం, రైతులకు న్యాయమైన ధర అందించాలనే ఉద్దేశంతో పాల కొనుగోలు ధరను రూ.100 లీటర్ కు పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్లు యూనియన్ ప్రతినిధులు వెల్లడించారు. ఈ సమావేశంలో అత్తర్, మారుతి, తిరుపతి గౌడ్, శ్రీను, గోర అరుణ్, వసీం, యాటం సాగర్, మైకెల్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి

చందుర్తి : ప్రభాతవార్త



చందుర్తి మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బాణాల లక్ష్మారెడ్డి కుమారుడు దీక్షిత్ రెడ్డి నిత్య వివాహ వేడుకల్లో రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి ఆదివారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి తో పాటు చందుర్తి మండలం లోని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకుల తో పాటు వివిధపార్టీల నాయకులు హాజరై వదువరులను ఆశీర్వదించారు.

భావితరాలకు స్ఫూర్తిగా వెండి తెరపైకి దొడ్డి కొమురయ్య జీవిత చరిత్ర

దొడ్డి కొమురయ్య సినిమా దర్శకుడు ఎం.సేనాపతి

దొడ్డి కొమురయ్య సినిమా వాల్ పోస్టర్ ఆవిష్కరణ

గోదావరిఖని, ప్రభాతవార్త:





భావితరాలకు స్ఫూర్తిగా తెలంగాణ గడ్డపై సాగిన రైతాంగ పోరాట చరిత్రలో చెరగని ముద్ర వేసిన తొలి అమరుడు, నిజాం నిరంకుశ పాలన, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా ప్రజలు సాగించిన పోరాటంలో ప్రాణత్యాగం చేసిన వీరుడు దొడ్డి కొమురయ్య జీవిత గాథ వెండితెరపై తేనున్నామని దొడ్డి కొమురయ్య సినిమా దర్శకుడు ఎం.సేనాపతి తెలిపారు. గోదావరిఖని పట్టణంలో ఉన్న తెలంగాణ అమరవీరుల స్థూపం దగ్గర దొడ్డి కొమురయ్య సినిమా వాల్ పోస్టర్‌ను సహ నిర్మాతలతో కలిసి ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం ప్రచారంలో భాగంగా ర్యాలీగా వెళ్లి హెచఎంఎస్ ఆఫీసులో రామగుండం నియోజకవర్గం నుండి సహనిర్మాతలుగా చేరిన వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎం.సేనాపతి మాట్లాడుతూ, 243 కులాలతో దొడ్డి కొమురయ్య సినిమాని తీయడం తన అదృష్టమని పేర్కొన్నారు. కొమురయ్య జీవితం, పోరాటం, త్యాగం, ఆనాటి సామాజిక పరిస్థితులను ప్రజలకు చేరువ చేయాలనే లక్ష్యంతో ఇండియన్ పీపుల్స్ ఫిలిం ఫ్యాక్టరీ ఆధ్వర్యంలో సినిమా నిర్మాణానికి సన్నాహాలు జరుగుతున్నట్లు పేర్కొన్నారు. ఈ చిత్రాన్ని కేవలం ఒక బయోపిక్‌గా కాకుండా, తెలంగాణ రైతాంగ పోరాటానికి ప్రతిబింబంగా తెరకెక్కించేందుకు చిత్ర బృందం ప్రణాళిక రూపొందించిందని వెల్లడించారు. చారిత్రక నేపథ్యం ఉన్న ఈ చిత్రాన్ని ప్రజల భాగస్వామ్యంతో నిర్మించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించామని, తెలంగాణలోని 33 జిల్లాల నుంచి ఆసక్తి ఉన్న వెయ్యి మంది సహ నిర్మాతలు చిత్ర నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాపకులు, సహా నిర్మాత ఆరెల్లి మల్లేష్ మాట్లాడుతూ కొమురయ్య జన్మస్థలం నుంచి జీవిత ప్రయాణం వరకు, రైతాంగం ఎదుర్కొన్న కష్టాలు, భూస్వామ్య దోపిడీ, ఆనాటి సామాజిక పరిస్థితులు, ప్రజల్లో పెల్లుబికిన ఉద్యమ చైతన్యం వంటి అంశాలను కథలో ప్రతిబింబించనున్నట్లు తెలిపారు. అన్యాయాన్ని ఎదిరించి ప్రజల కోసం ప్రాణాలను సైతం లెక్కచేయని ఆయన ధైర్యం, త్యాగం, పోరాట స్ఫూర్తిని నేటి తరానికి పరిచయం చేయడమే ఈ చిత్ర ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సహ నిర్మాతలు గంటి శంకర్, కాసర్ల రాజిరెడ్డి, శంకర్ గౌడ్, గోగుల రాజిరెడ్డి, రాదండి బాలయ్య, మాతంగి శ్రీనివాస రావు, కొమ్మ కుమార్, కుక్క చంద్రమోళి, భారతి, లావణ్య తదితరులున్నారు.

విద్య వ్యాపారీకరణను వెంటనే అరికట్టాలి

కరీంనగర్,ప్రభాతవార్త :



విద్యను మార్కెట్ సరుకుగా మార్చే విధానాలను స్వస్తి చెప్పి, కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందించాలని ఖిడెమోక్రటిక్ ఆల్ టీచర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఆదివారం కరీంనగర్ లోని తారక హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మహమ్మద్ మోహినుద్దీన్, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్లు జి. వెంకటదాసు, వినాయక్ రెడ్డి, కవి షాయెబ్ ఉల్లా, జర్నలిస్ట్ ఓ. సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తోంది కానీ, నాణ్యమైన ఉచిత విద్యను అందించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రైవేట్ విద్యాసంస్థలతోనే నాణ్యత పెరుగుతుందనే నెపంతో విద్యా వ్యవస్థను పెట్టుబడిదారులకు అప్పజెప్పడం వల్ల ఉన్నత వర్గాలకే మేలు జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సరైన ప్రమాణాలు లేకపోవడం వల్ల ఇంజనీరింగ్ పూర్తి చేసిన విద్యార్థుల్లో 75 శాతం మందికి నైపుణ్యాలు లేక ఉద్యోగాలు లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలోని 11 ప్రభుత్వ యూనివర్సిటీల్లో ఉన్న మొత్తం విద్యార్థుల సంఖ్య కంటే, ఒక్క మల్లా రెడ్డి ప్రైవేట్ విద్యాసంస్థలోనే 75 వేల మందికి పైగా విద్యార్థులు ఉండటం విద్యా వ్యవస్థ వైఫల్యానికి నిదర్శనమని మండిపడ్డారు. ప్రభుత్వ పాఠశాలల్లో వేలాది సింగిల్ టీచర్ విద్యాసంస్థలు అరాకొరా సదుపాయాలతో కొట్టుమిట్టాడుతున్నాయని విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్య వ్యాపారీకరణ విధానాలను నిలిపివేసి, అందరికీ సమగ్ర ఉచిత విద్యను అందించే బాధ్యత తీసుకోవాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున నిలదీస్తామని హెచ్చరించారు.దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్వాడి సుదర్శన్,ఏ ఐ ఎస్ బీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంబటి జోజి రెడ్డి, అహాప్స్, రాష్ట్ర కార్యదర్శి గుర్రాల రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల ఎంతో అభివృద్ధి చేస్తున్నాము

ఎన్ని విమర్శలు చేసినా అభివృద్ధి ఆగదు

జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:జగిత్యాల ఎంతో అభివృద్ధి చేస్తున్నామని ఎన్ని విమర్శలు చేసిన అభివృద్ధి ఆగదని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ విలేకరుల సమావేశం నిర్వహించారు. సందర్భంగా సంజయ్ కుమార్ మాట్లాడుతూసీనియర్ నాయకులు జీవన్ రెడ్డి మాటలు ద్వేషపూరితంగా ఉన్నాయి.కానీ విమర్శ లా లేవు.కార్యకర్తలను కాదని కేసీఆర్ ను చాటుగా కలిసి జీవన్ రెడ్డి,ప్యాకేజీ మాటలు మాట్లాడుతున్నారు.గత 10ఏండ్లు కేసీఆర్ ను తీవ్రంగా విమర్శించి,కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేశారు.ముఖ్యమంత్రి నీ నన్ను ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ అనడం విడ్డూరంగా ఉంది.ప్రజల కోసం పని చేసినందుకా ప్రైవేట్ లిమిటెడ్ అనడం. జీవన్ రెడ్డి ఇందిరమ్మ ను తిడుతూ రాజకీయాలు చేశారు.ఇంటికి ఇందిరా భవన్ అని పేరు పెట్టారు.జీవన్ రెడ్డి కి నచ్చినివారిని తిడుతూ రాజకీయాలు చేయడం ప్రజలందరికీ తెలుసు.2008 లో ఇందిరమ్మ కాలని శంకుస్థాపన చేసి వారిని మర్చిపోతే17 ఏండ్ల తర్వాత నేను పట్టించుకున్నా...ఇండ్లు కట్టినా.ప్రభుత్వం తో కలిసి పని చేస్తే నే అర్బన్ హౌసింగ్ కాలని కి 34 కోట్లు మంజూరు అయ్యాయి.గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో మేము డబల్ బెడ్ రూమ్ ఇండ్ల మోలిక సదుపాయాలు కల్పించలేదు అంటే కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచాక మీరు ఎమ్మెల్యే గా ఉండి 8 నెలలు ఏం చేశారు...ఉగాది కి బూరె లు తినిపిస్తా అని కాలని వాసులతో అన్నారు ఏమైంది.రాష్ట్రంలో అత్యధిక డబల్ బెడ్ రూమ్ ఇండ్ల ను కేసీఆర్ ఇచ్చారు అది సత్యం.వాగు దాటిన తర్వాత తెప్ప తగలేసి మాటలు నాకు రావు.ఎప్పుడైనా ఇందిరమ్మ కాలని గురించి నిధులు కావాలని కేసీఆర్ ను కోరారా..కాంట్రాక్టర్ లు కమిషన్ ఇప్పుడు 15 శాతం గతంలో 4 శాతం అంటే ఎవరిని అంటున్నారు. కేసీఆర్ 4 శాతం తీసుకున్నట్ట...వయసు పెరిగి ఇష్టారీతిన మాట్లాడుతున్నారు.మెడికల్ కాలేజీ ఏర్పాటులో నా ప్రయత్నం ఉంది.తెలంగాణ లో మెడికల్ కాలేజీ ఆసుపత్రి నర్సింగ్ కాలేజీ ఒక దగ్గర ఉన్న ఏకైక జిల్లా జగిత్యాల.334 వైద్యులు 366 సిస్టర్ లు 730 పడకల ఆసుపత్రి శాంక్షన్ అయ్యాయి అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం లో 8 నెలలు ఎమ్మెల్సీ గా ఉండి మీరు ఏం చేశారు చెప్పాలన్నారునియోజకవర్గం లో 3500 ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం లో ఉన్నాయి.కొన్ని పూర్తి అయ్యాయి.2 వేల ఇండ్లు మంజూరు అయ్యాయి.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులు త్వరితగతిన జరుగుతున్నాయి.విద్య వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం అన్నారు.గొల్లపల్లి రోడ్డులో మహిళా డిగ్రీ కలశాల ను ఎమ్మెల్సీ గా ఉండి పట్టించుకోలేదు.తాటిపల్లి చల్గల్ లిఫ్ట్ పనులు పరిస్థితి ఏంటి.ప్రతి పనిని విమర్శించాలంటే గతంలో చేసిన పనుల పై పూర్తి చిట్టా ఉంది.కొత్త బస్టాండ్ పెట్రోల్ బంక్ విషయం లో జీవన్ రెడ్డి అనుచరులు మున్సిపల్ లో ఉన్నపుడు ఇచ్చిన అనుమతులు కాదా.జగిత్యాల సమగ్ర అభివృద్ధి కి కృషి చేస్తున్నామని అన్నారు.గత 4 ఏండ్లు లో కాంట్రాక్టర్ లు బిల్లులు రాకనే పనులు చేయలేదు.సీనియర్ నాయకులు వారి హయాంలో అభివృద్ధి కన్నా అణచివేతలకే ప్రాధాన్యం ఇచ్చారు అన్నారు.మాజీ జెడ్పీ చైర్మన్ పై విజిలెన్స్ కేసు పెట్టించారు. జిల్లా అధ్యక్షుని భూ కబ్జా దారు అన్నారు.కేసీఆర్ ను దశాబ్ద కాలం తిట్టారు.అవన్నీ మర్చిపోయారా.అన్ని నియోజకవర్గాలకు 1500 డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కేసీఆర్ మంజూరు చేస్తే. నేను 4500 నిర్మించామని ప్రజలకు తెలుసు అన్నారు

పోచంపల్లి క్రీడాకారులను అభినందించిన క్రికెటర్ అంబటి రాయుడు

మానకొండూర్,ప్రభాతవార్త :



మానకొండూరు మండలంలోని పోచంపల్లి ఆదర్శ పాఠశాల, కళాశాల విద్యార్థులు భార్గవి, కిరణ్మయి క్రికెట్ క్రీడలో కనబరిచిన ప్రతిభకు ఇండియా క్రికెటర్ అంబటి రాయుడు అభినందించారు. ఆదివారం హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్ సి ఏ) ఆధ్వర్యంలో ఉమెన్స్ ఓపెన్ క్రికెట్ సెలక్షన్ వీ జే ఆర్ మెమోరియల్ క్రికెట్ గ్రౌండ్ అలుగునూర్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇండియన్ క్రికెటర్ అంబటి రాయుడు పాల్గొన్నారు. పోచంపల్లి ఆదర్శ పాఠశాల విద్యార్థులు భార్గవి, కిరణ్మయి క్రికెట్ క్రీడలో భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదుగుతారని విద్యార్థులను ప్రముఖ క్రికెటర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్, పాఠశాల ప్రిన్సిపాల్ పద్మశ్రీ, వైస్ ప్రిన్సిపాల్ సుమన్, పిడి విష్ణువర్ధన్, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

జగిత్యాల వస్త్ర వ్యాపార సంఘం నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన డా.బోగ శ్రావణి

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:





జగిత్యాల పట్టణ వస్త్ర వ్యాపార సంఘం నూతన అధ్యక్ష,కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి బీజేపీ జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ బోగ శ్రావణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వస్త్ర వ్యాపార సంఘం అధ్యక్షులు ఆకుబత్తిని శ్రీనివాస్ తో పాటు నూతన కార్యవర్గ సభ్యులకు ఆమె శాలువా కప్పి,పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.పట్టణంలోని వస్త్ర వ్యాపారుల సంక్షేమానికి,వారి సమస్యల పరిష్కారానికి నూతన కార్యవర్గం ఎల్లప్పుడూ కృషి చేయాలని ఆమె ఆకాంక్షించారు.ఈ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ దావ వసంత,మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువల జ్యోతి,బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల శ్రీనివాస్,నాయకులు ఆముద రాజు,కాశెట్టి తిరుపతిలతో పాటు వస్త్ర వ్యాపార సంఘం సభ్యులు,నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సంతాపం వ్యక్తం చేసిన ఎమ్మెల్సీ ఎల్ రమణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:జగిత్యాల జిల్లా రాయికల్ మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ తల్లి కట్కం లక్ష్మీ మృతి పట్ల చిం తిస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ ఎమ్మెల్సీ ఎల్ రమణ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.



వాసవి దేవాలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన

శంకుస్థాపన చేసిన రాంబాబు దంపతులు

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

మెట్‌పల్లి పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ పునర్నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా గర్భాలయ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివారం తెల్లవారుజామున సుమారు మూడు గంటలకు మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, మెట్‌పల్లి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు రాంబాబు-సంతోషిని దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి గర్భాలయానికి శంకుస్థాపన చేశారు. అర్చకులు భాస్కర శర్మ, విధమోళి శర్మ, బాలకృష్ణ శర్మల ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శంకుస్థాపన సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో కార్యక్రమాలు జరిగాయి. ఆలయ పునర్నిర్మాణంతో భక్తులకు మరింత మెరుగైన వసతులు అందుబాటులోకి రానున్నాయని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు మైలారపు రాంబాబు మాట్లాడుతూ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయం పట్టణంలోని ఆర్యవైశ్యుల ఆధ్యాత్మిక కేంద్రంగా ఎంతో ప్రాధాన్యత





కలిగి ఉందన్నారు. ఆలయాన్ని భక్తుల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి చేసి, భవిష్యత్ తరాలకు మరింత వైభవంగా అందించేందుకు పునర్నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధికి భక్తులు, దాతలు సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అదనపు కార్యదర్శి చాడ చందు, ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి ఎల్మీ రవి, కోశాధికారి దొంతుల లక్ష్మీనారాయణ, వాసవి దేవాలయ అధ్యక్షులు చాడ సురేష్, వాసవి గార్డెన్ అధ్యక్షులు కోట కిరణ్‌కుమార్, చిట్టిమిల్ల శ్రీనివాస్, వాసవి క్లబ్ అధ్యక్షులు కొండూరు రాజేష్, పుల్లూరి సనత్, బండారి ప్రసాద్, అక్కినపల్లి సందీప్, ఆమెటి లక్ష్మీకాంతం, సాంస్కృతిక కమిటీ అధ్యక్షులు చింత లవకుమార్, ఆమెటి సందీప్, పాముపాటి అమర్‌నాథ్, కట్కం నరేష్, నరేంద్రుల రవి, జొన్న శ్రీనివాస్, కంభంపాటి భాస్కర్, వెలగందుల లక్ష్మీనరసయ్య, వెలగందుల జలంధర్, మహాజన్ రామకృష్ణ, పి. చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వెయ్యి రోజుల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- సెప్టెంబర్ 2 నుంచి 8 వరకు నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ కార్యక్రమాలు
- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు
- కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:





జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ లు కలిసి ముఖ్య నాయకులతో సమావేశమై కార్యక్రమాల నిర్వహణపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని, వెయ్యి రోజుల పాలనలో ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజలకు వివరించాలని నాయకులకు కార్యకర్తలకు సూచించారు. రైతులు, యువత, మహిళలు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు ప్రభుత్వ వైఫల్యాలను ప్రతి గ్రామం, ప్రతి వార్డులో ప్రజలకు తెలియజేయాలని నాయకులు సూచించారు. సెప్టెంబర్ 2 నుంచి 8వ తేదీ వరకు నిర్వహించే కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన మండల అధ్యక్షులు, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగట్టాలని బిఆర్ఎస్ కార్యకర్తలకు బిఆర్ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ లు కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తవుతున్న సందర్భంగా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ పార్టీ కార్యాచరణకు సిద్ధం చేశారు. ఇందులో భాగంగా సెప్టెంబర్ 2 నుంచి 8వ తేదీ వరకు నియోజకవర్గవ్యాప్తంగా నిర్వహించాల్సిన కార్యక్రమాలపై మెట్‌పల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.

శివాజీ సేన జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగా బుస మధు

మల్లాపూర్ ప్రభాతవార్త



ఛత్రపతి శివాజీ సేన జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగా బుస మధు ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు తోట మధుకర్ ఆదివారం రోజున తెలిపారు. తెలంగాణలో జిల్లా స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు శివాజీ సేనను మరింత బలోపేతం చేసే బాధ్యతలను మధు కు అప్పగించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షుడు బుస మధు మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు తోట మధుకర్ కు, తన నియామకానికి సహకరించిన శివాజీ సేన నాయకులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను పదవిగా కాకుండా బాధ్యతగా భావించి పనిచేస్తానన్నారు. శివాజీ సేనను బలోపేతం చేయడంలో ముందుంటానని మధు తెలిపారు. బాధ్యతలు అప్పగించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు

ఎస్ఐఆర్ ప్రక్రియపై బీజేపీ బీఎల్‌పల సమావేశం

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:



ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా బీజేపీ కార్యకర్తలు, బీఎల్ఏల విస్తృత స్థాయి సమావేశం పట్టణ అధ్యక్షుడు ధోనికెల నవీన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాస్ నివాసంలో జరిగిన సమావేశానికి జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరిబాబు, జిల్లా కన్వీనర్ పుప్పాల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియలో కార్యకర్తలు హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేసి ప్రజలకు సహకరించాలని సూచించారు. 18 ఏళ్లు నిండిన యువతీ యువకుల ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని, బూత్ స్థాయిలో ఎస్ఐఆర్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. అనర్హులు, డూప్లికేట్ ఓట్లను గుర్తించి తొలగించేలా కార్యకర్తలు కృషిచేయాలని సూచించారు.

మెట్‌పల్లి వార్త



బి. ఎల్. ఓ కు సర్ సర్వే లో సహకారం అందజేసిన సామాజిక కార్యకర్త

మల్లాపూర్ ప్రభాతవార్త



మల్లాపూర్ మండల కేంద్రం లో ఆదివారం రోజు సెలవును సైతం పక్కన పెట్టి 13 వ వార్డు లో ఓటరు సర్వే లో నోటీసు లు వచ్చిన ఓటరు ల ఇంటింటికి వెళ్లి రాధ అనే బీ. ఎల్. ఓ ఓటరు లకు నోటీసు లు అందజేసారు. ఈ ప్రక్రియ లో ఆమె సోదరుడు అయిన సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి తనవంతు సహకారం అందించారు. ప్రతీ ఓటరు ఓటు అనవసరం గా తీసివేయడం జరగదు, చిన్న చిన్న తప్పులు ఉండడం వల్లనే నోటీసు లు వచ్చాయని, నోటీసు వచ్చినంత మాత్రాన మీ ఓటు తొలగించబడినట్లు అనుకోవద్దు అని ఓటరు లకు ఉన్న పలు అనుమానాలు నివృత్తి చేసారు. ఈ కార్యక్రమం కు ఇస్లావత్ జీవన్, ఇస్లావత్ తిరుపతి, జటోత్ రాజేష్ మరియు బంజారా తండా ఓటర్లు సహకరించారు.

బర్కత్‌పుర యూత్ అధ్యక్షుడిగా తమీజుద్దీన్

మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త :



పట్టణంలోని బర్కత్‌పుర యూత్ అధ్యక్షుడిగా తమీజుద్దీన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయనను అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. అనంతరం యూత్ సభ్యులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తమీజుద్దీన్ మాట్లాడుతూ యువతను ఏకతాటిపైకి తీసుకువచ్చి విద్య, క్రీడలు, ఉపాధితో పాటు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తానన్నారు. కార్యక్రమంలో మొహమ్మద్ అహ్మద్, యూసుఫ్ అలీ, కౌన్సిలర్ ఆజీమ్, రాహూఫ్, షకీల్, జాకీర్, ఇస్మాయిల్, ముజ్జు, రియాజ్, వసీం, అజీమ్, మతీన్, పాల్గొన్నారు.

టీఆర్ఎస్‌లో భారీగా యువకుల చేరికలు

కండువాలు కప్పి ఆహ్వానించిన డా.రఘు

మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త:



తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్)లో చేరికల పర్వం కొనసాగుతోంది. ఆదివారం మెట్‌పల్లిలోని పార్టీ కార్యాలయంలో కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ రఘు సమక్షంలో మెట్ల చిట్టాపూర్ గ్రామానికి చెందిన 30 మంది యువకులు పార్టీలో చేరారు. శివకుమార్ నాయక్ ఆధ్వర్యంలో ఏఎస్ఆర్ బంజారా తండాకు చెందిన యువకులకు డా. రఘు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ నేతలు సుఖీందర్ గౌడ్, రేండ్ల రాజన్న, లింగంపల్లి సంజీవ్, ఎంఏ ముఖీమ్, విక్రాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనపై బీఆర్ఎస్ నిరసన

- 6 గ్యారంటీలు.. 420 హామీల అమలులో
- విఫలమైందని తోట అగయ్య విమర్శలు

వీర్నపల్లి, ఆగస్టు 30,ప్రభాత వార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేదని బీఆర్ఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు తోట అగయ్య ఆరోపించారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్,బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు వీర్నపల్లి మండల కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో చేపట్టనున్న నిరసన కార్యక్రమాలపై సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తోట అగయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల్లో 6 గ్యారంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చి, 1000 రోజులు గడిచినా వాటిని పూర్తిస్థాయి లో అమలు చేయలేదని విమర్శించారు. రైతుభరోసా, రైతు రుణమాఫీ, రైతుబీమా,మహిళలకు మహాలక్ష్మి పథకం,తులం బంగారం,పింఛన్ల పెంపు,నిరుద్యోగ భృతి,ఉద్యోగాల భర్తీ వంటి హామీలను ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు.

రైతుల వినూత్న నిరసన..

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మి మోసపోయామని ఆరోపిస్తూ ముఖ్రా (కే) గ్రామానికి చెందిన రైతులు పంట పొలాల్లో 6 గ్యారంటీలు, 420 హామీల ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. ఒంటి కాళ్లపై నిలబడి గుంజీలు తీస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, ఎకరానికి రూ.15 వేల రైతుభరోసా, రైతుబీమా వంటి హామీలను వెంటనే



అమలు చేయాలని డిమాండ్ చేశారు. కల్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, పింఛన్ల పెంపు, మహిళలకు నెలకు రూ.2,500, నిరుద్యోగ భృతి, ఉద్యోగాల భర్తీ వంటి హామీలను కూడా నెరవేర్చాలని తోట అగన్న ప్రభుత్వాన్ని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తోందని విమర్శిస్తూ, ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి, సెస్ డైరెక్టర్ మదుగుల మల్లేశం, స్థానిక సర్పంచ్ మల్లారపు జ్యోత్స్నఅరుణ్, మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ చాంద్ పాషా, జిల్లా బంజారా సేవా సంఘం అధ్యక్షుడు గుగులోత్ సురేష్ నాయక్, మహిళా మండల అధ్యక్షురాలు గుగులోత్ కళతిరుపతి నాయక్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉద్యమకారుల జేఏసీ జిల్లా చైర్మన్‌గా గజ్జల దేవరాజు

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:

రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమకారుల సంఘాల జేఏసీ చైర్మన్‌గా గజ్జల దేవరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం జిల్లా కేంద్రంలో వివిధ ఉద్యమకారుల సంఘాల ప్రతినిధుల సమావేశం నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా దేవరాజు మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరినీ ప్రభుత్వం తక్షణమే గుర్తించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా అర్హులైన ఉద్యమకారులందరికీ 250 గజాల నివేశన స్థలం, పింఛన్ అందించాలని కోరారు. ఉద్యమకారుల సంక్షేమం, హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడతానని స్పష్టం చేశారు.కార్యక్రమంలో జేఏసీ



గౌరవాధ్యక్షుడు బుస్స వేణు, నాయకులు రాచర్ల వెంకన్న, కర్నె లక్ష్మి, పత్తిపాక పద్మశంకర్, అక్కెనపల్లి కరుణాకర్, మాజీ సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కరుణాకర్, బండి దేవదాస్, నిమ్మశెట్టి విజయ్, వెంగల శ్రీకాంత్ గౌడ్, మడుపు వనజ, గుగులోతు రేన, ఆఫ్రోజ్, పవన్ సాయికిరణ్ గౌడ్, కాసర్ల పవన్, లింగంపల్లి మధు, సికందర్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్లతో పేదల సొంతింటి కల సాకారం

కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాజు

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త



తంగళ్ళపల్లి మండలం తాడూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కాంగ్రెస్ నాయకులు ఆదివారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మునిగల రాజు మాట్లాడుతూ అర్హులైన నిరుపేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు.ఇళ్ల నిర్మాణం పేదలకు ఆర్థిక భారంగా మారకూడదనే ఉద్దేశంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిమెంట్, ఇసుక తదితర నిర్మాణ సామగ్రి ధరలను తగ్గిస్తూ జీఓ విడుదల చేసిందని తెలిపారు.ఇది పేదల ప్రభుత్వం, పేదల సంక్షేమమే ప్రభుత్వానికి ముఖ్య లక్ష్యం అని పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ఎలాంటి అవకతవకలు,అక్రమ వసూళ్లకు తావులేదని స్పష్టం చేశారు.అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇళ్లు మంజూరు అవుతాయని తెలిపారు.ఇళ్ల మంజూరు పేరుతో ఎవరైనా డబ్బులు అడిగితే నమ్మవద్దని, దళారులను నమ్మి మోసపోవద్దని లబ్ధిదారులకు సూచించారు. ఇల్లు లేని పేదలకు సొంతింటిని అందించి వారి ఆత్మగౌరవాన్ని పెంచడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రధాన ఉద్దేశమని అన్నారు. అనంతరం భూమిపూజతో తమ సొంతింటి నిర్మాణానికి అడుగు పడటం పై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సర్ కోఆర్డినేటర్ టోనీ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరళ్ల నర్సింగము,సర్పంచ్ సదానందం,డైరెక్టర్ శైలజ,సెక్రటరీ కవిత,జిల్లా ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి చెన్నమనేని ప్రశాంత్,నాయకులు బండి పరుశురాం, రాజలింగం, ఎగుర్ల ప్రశాంత్,గుగిళ్ళ భరత్,శ్రీరామ్,మిరాల శ్రీనివాస్,రంగు శ్రీనివాస్, రవి,ప్రేమ్,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవా రంగంలో విశిష్ట సేవలకు ఎడమల శ్రీధర్ రెడ్డికి డాక్టరేట్ ప్రధానం

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:

ప్రజాసేవా రంగంలో విశిష్ట సేవలు అందిస్తూ సమాజ అభ్యున్నతికి కృషి చేస్తున్న తంగళ్ళపల్లి మండల కేంద్రానికి చెందిన ఎడమల శ్రీధర్ రెడ్డికి యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు.పుదుచ్చేరిలోని కంబన్ కళై అరంగం ఆడిటోరియంలో శనివారం రాత్రి జరిగిన ఈ కార్యక్రమంలో యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ వ్యవస్థాపకులు, డైరెక్టర్ గౌరవనీయ జడ్జి డా. కె. వెంకటేశన్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ ప్రిన్సిపల్ సెక్రటరీ, తమిళనాడు ప్రభుత్వం శ్రీ పి.ఆర్. శంపత్ ,తిళీ, అంబాసిడర్ డా. పర్వీందర్ సింగ్, అంతర్జాతీయ న్యాయవాది డా. కావేటి శ్రీనివాస్ రావు, యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పి. అమృతవల్లి, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జాతీయ కమిషనర్ డా. కె. సుకుమార, మద్రాస్ హైకోర్టు గౌరవ ఆర్బిట్రేటర్ డా. ఎస్. సిద్ధార్థన్, యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ తోడేటి శ్రీకాంత్ తదితర ప్రముఖుల చేతుల మీదుగా ఎడమల శ్రీధర్ రెడ్డి గౌరవ డాక్టరేట్‌ను స్వీకరించారు.ఈ



సందర్భంగా ఎడమల శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ తన సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్ అందించడం ఎంతో ఆనందంగా, బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. ఈ గౌరవం తనపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో కూడా ప్రజాసేవకు అంకితమై మరింతగా పనిచేస్తానని పేర్కొన్నారు. ప్రజాసేవా రంగంలో చేసిన కృషికి లభించిన ఈ గౌరవ డాక్టరేట్ పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

సిరిసిల్ల వార్త

మండల రెడ్డి సంఘం ఎన్నికలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



రాజాబహదూర్ వెంకట్రాంరెడ్డి రెడ్డి సంఘం నూతన మండల కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల కేంద్రంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో రెడ్డి సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు కంకణాల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు.ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి హాజరయ్యారు.అధ్యక్షుడిగా ఉమ్మెంతల మహిపాల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా గడ్డం రవీందర్ రెడ్డి,ఉపాధ్యక్షులుగా చిలువేరు సంతోష్ రెడ్డి,పారుపల్లి దేవేందర్ రెడ్డి,భూంపెల్లి రవీందర్ రెడ్డి ఎన్నికయ్యారు.సభ్యులుగా శ్రీనివాస్‌రెడ్డి, మల్లారెడ్డి,సత్యనారాయణ రెడ్డి,హరికృష్ణ రెడ్డి,ఎల్లారెడ్డి,కమలాకర్ రెడ్డి,సంజీవ రెడ్డి,రవీందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన అధ్యక్షుడు ఉమ్మెంతల మహిపాల్ రెడ్డి రెడ్డి సంఘ భవన నిర్మాణానికి తన వంతుగా రూ.10 లక్షల విరాళం అందజేస్తున్నట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు తుంకుంట రాజేందర్ రెడ్డి,కట్ట నరసింహా రెడ్డి,వివిధ గ్రామాల అధ్యక్షులు,సంఘ సభ్యులు పాల్గొన్నారు.

అండర్ 16 రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నీలో సారంపల్లి ప్రిన్స్ జట్టు విజయం

విజయం సాధించిన జట్టును అభినందించిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజు

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:



సిద్దిపేటలో జరిగిన అండర్16 రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో కరీంనగర్ జట్టు పై సారంపల్లి ప్రిన్స్ క్రికెట్ అకాడమి జట్టు విజయం సాధించింది.అండర్ 16 రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నీలో విజయం సాధించిన జట్టును మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మునిగెల రాజు అభినందించారు.ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించే విధంగా ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తుందని అన్నారు.ఉద్యోగ నియామకాల్లో కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పోర్ట్స్ కోటాలో ప్రత్యేక రిజర్వేషన్ ఇస్తుంది అని పేర్కొన్నారు.టోర్నీలో గెలుపొందిన సారంపల్లి జట్టుకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గుగిళ్ళ భరత్, కిషన్,కోలా వినీష్,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ సర్వీసులు

ఉదయం 5 నుంచి 8:15 వరకు బస్సులుముందస్తు రిజర్వేషన్ సదుపాయం

సిరిసిల్ల డిపో మేనేజర్ ప్రకాశ్ రావు

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:

సిరిసిల్ల నుంచి హైదరాబాద్‌లోని జేబీఎస్ మార్గంలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక రిజర్వేషన్ ఎక్స్‌ప్రెస్ బస్సులను అందుబాటులోకి తెచ్చినట్లు డిపో మేనేజర్ ప్రకాశ్‌రావు ఆదివారం తెలిపారు.ఉదయం వేళ హైదరాబాద్ వెళ్లే ఉద్యోగులు,విద్యార్థులు,చిరువ్యాపారుల సౌకర్యార్థం ఉదయం 5:00 గంటల నుంచి 8:15 గంటల వరకు ప్రతి అరగంటకు ఒక బస్సు చొప్పున సర్వీసులు నడపనున్నట్లు పేర్కొన్నారు.ఈ మార్గంలో మొత్తం 8 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ సర్వీసులను కేటాయించారు.

బయలుదేరే సమయాలు : ఉదయం 5:00,5:30,6:00,6:30, 7:00, 7:30,8:00,చివరి బస్సు 8:15 గంటలకు సిరిసిల్ల డిపో నుంచి బయలు దేరుతాయి.

సర్వీస్ నంబర్లు : 93492, 93493, 93494, 93495, 93496, 93497, 93498, 93499. ప్రయాణికులు తమ ప్రయాణాన్ని సులభతరం చేసుకునేందుకు ఈ అన్ని సర్వీసులకు ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం కల్పించినట్లు డీఎం తెలిపారు. అధికారిక వెబ్‌సైట్ లేదా మొబైల్ యాప్ ద్వారా సీట్లు రిజర్వ్ చేసుకోవచ్చని, ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ తిమ్మాపూర్ గ్రామానికి చెందిన గాదె అన్నపూర్ణ సంతోష్‌ల ఇందిరమ్మ ఇంటి గృహ కార్యక్రమానికి జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు గృహప్రవేశ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఎమ్మెల్యే చీరను కానుకగా అందజేశారు.అనంతరం ఇంటికి విద్యుత్ స్తంభాలు లేకపోవడం వల్ల విద్యుత్ సౌకర్యం లేని విషయాన్ని గమనించిన ఎమ్మెల్యే, వెంటనే స్పందించి విద్యుత్ శాఖ ఏఈతో ఫోన్‌లో మాట్లాడారు.ఇందిరమ్మ ఇళ్లకు ప్రభుత్వం ప్రత్యేకంగా విద్యుత్ స్తంభాలను మంజూరు చేస్తుందని,సంబంధిత అధికారులు వెంటనే స్థలాన్ని పరిశీలించి కరెంట్ పోల్స్ ఏర్పాటు చేసి త్వరితగతిన విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,జగిత్యాల నియోజకవర్గానికి రెండవ విడత కింద 2,000 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని వెల్లడించారు.అలాగే లబ్ధిదారులకు సంబంధించిన ఇందిరమ్మ ఇళ్ల చివరి బిల్లు మంజూరుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల



చర్యలు చేపట్టిందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన నిధులు,బాకాయిలు ఇంకా విడుదల కానప్పటికీ,పేదలకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే మొత్తం బిల్లుల చెల్లింపులు చేస్తోందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మోహన్ రెడ్డి,ఉప సర్పంచ్ అనిత గంగాధర్,నాయకులు బియ్య సాగర్, పన్నాల మహిపాల్ రెడ్డి,కోడిపెల్లి సురేష్, దుమాల రాజేష్,గిద్దె శంకరయ్య,నక్క అనిల్ తదితర ప్రజాప్రతినిధులు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సేవ చేయడం మహాభాగ్యం

సత్యసాయి సేవ సమితి సేవలు అభినందనీయం

ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

సత్య సాయి సేవ సమితి సభ్యులు చేసే సేవలు ఎంతో అభినందనీయమని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల సత్యసాయి సేవా సమితి సత్యసాయి నిత్య అన్నదాన సేవా ట్రస్ట్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో నిర్వహిస్తున్న శ్రీ సత్య సాయి నిత్యాన్న ప్రసాద సేవా పథకం (రోగుల సహాయకులకు ఉచిత అన్న ప్రసాదం)పదవ వార్షికోత్సవం సందర్భంగా హాజరై అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొని కట్ చేసి,సహాయకులకు అన్న



ప్రసాదం స్వయంగా వడ్డించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, డి సి సి అధ్యక్షులు గజంగి నందయ్య,పట్టణ అధ్యక్షులు కొత్త మోహన్, కౌన్సిలర్ పిట్ట ధర్మరాజు , ఆర్ ఎం ఓ డా. విజయ్ రెడ్డి,రాజు,సత్య సాయి ట్రస్ట్ సభ్యులు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నవరాత్రి ఉత్సవాల ఆహ్వాన కరపత్రాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పద్మనాయక కళ్యాణ మంటపంలో పద్మనాయక వెలమ సంక్షేమ మండలి, గణేష్ ఉత్సవ కమిటీ జగిత్యాల వారి ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాల ఆహ్వాన కరపత్రాన్ని ఆవిష్కరించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ .ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సాగర్ రావు,ప్రధాన వేణుగోపాల్‌రావు,ఉత్సవ కమిటీ అధ్యక్షులు సాగి రామారావు,కార్యవర్గ సభ్యులు,ఉత్సవ కమిటీ సభ్యులు సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎం టేస్టీ హబ్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ప్రారంభించిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల కొత్త బస్టాండ్ ఫైర్ స్టేషన్ వక్కన నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ఎం టేస్టీ హబ్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌ను ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్, డీసీసీ అధ్యక్షులు గాజంగి నందయ్య కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నూతనంగా ప్రారంభించిన ఎస్ఎం టేస్టీ హబ్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ప్రజలకు నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని అందిస్తూ మంచి ఆదరణ పొందాలని ఆకాంక్షి ంచారు. నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పంబాల సుజాత రాము తదితరులు పాల్గొన్నారు.



రెడ్డి నిరసన దీక్షను విజయవంతం చేయాలి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



రెడ్డి నిరాహార దీక్షను విజయవంతం చేయాలని రెడ్డి సంఘ సభ్యులు పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్లో ఆదివారం రెడ్డి సంఘ సభ్యులు పోస్టర్ ఆవిష్కరించారు.రైతుల అకాల మరణంతో వారి కుటుంబాలకు ఆర్థికంగా చేయూతనిచ్చే రైతు బీమా పథకాన్ని ప్రభుత్వం కొనసాగించాలని కోరుతూ రాష్ట్ర రెడ్డి సంఘాలు సెప్టెంబర్ 8వ తేదీన హైదరాబాదులోని ఇందిరా పార్కు వద్ద నిరసన దీక్షకు పిలుపునిచ్చాయి. వీటితో పాటు 1000 కోట్లతో వెంటనే రెడ్డి కార్పొరేషన్ పాలకవర్గాన్ని వెంటనే ఏర్పాటు చేస్తూ హైదరాబాదులో రెడ్డి హాస్టల్ కొరకు బుద్వేల్ లో కేటాయించిన 15 ఎకరాల స్థలాన్ని అక్కడే కొనసాగించాలని, ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లను అన్ని విభాగాలలో అమలు చేయాలని కోరుతూ దీక్షకు పిలుపునిచ్చాయి. ఇందుకు సంబంధించి జగిత్యాల జిల్లా రెడ్డి ఐక్యవేదిక ఆధ్వర్యంలో వివిధ మండలాల నుండి వచ్చిన రెడ్డి ప్రతినిధులచే పోస్టర్ ఆవిష్కరణ ధరూరులోని రెడ్డి ఫంక్షన్ హాల్ కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి ఐక్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు నేరెళ్ళ భూమారెడ్డి, జిల్లా అధ్యక్షులు గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, రెడ్డి జన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పెర వెంకట రెడ్డిలతో పాటు అన్నెడ మనోహర్ రెడ్డి, కొత్తపేట గంగారెడ్డి, గూడ రమేష్ రెడ్డి, కాటిపెల్లి మునీందర్ రెడ్డి, బద్దం లింగారెడ్డి, ఎడమల సతీష్ రెడ్డి, ఎడమల రాంరెడ్డి, గడ్డం దీపక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పావని కంటి ఆసుపత్రిలో ఉచిత కంటి ఆపరేషన్లు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;

జగిత్యాల పావని కంటి ఆసుపత్రి, ఆపి,రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యం లో జగిత్యాల నియోజకవర్గానికి చెందిన నిరుపేదలు 10 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్



కుమార్ .అనంతరం ఉచిత కళ్ళ అద్దాలు, మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డా.విజయ్, సీనియర్ నాయకులు బండశంకర్, శ్రీనివాసరావురావు,ఏనుగులరాజు, ఆసుపత్రిసిబ్బంది,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త



విజ్ఞాన యాత్రలో జగిత్యాలపద్మశాలి సంఘ మహిళలు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త:



జగిత్యాల పట్టణ పద్మశాలిసంఘ మహిళా మండలిసభ్యులు దాదాపు 50మంది ఆదివారం జగిత్యాల నుండి విజ్ఞాన యాత్ర కు వెళ్లారు.ఈ ఆధ్యాత్మిక, విజ్ఞాన యాత్ర మాకు ఎంతో ఆనందానికి దోహదపడుతుందని మహిళా మండలి సభ్యులు అన్నారు. ఈ యాత్రలో కాల భైరవ ఆలయం, చాముండేశ్వరి ఆలయం, ఏడు పాయల దుర్గమ్మను దర్శించినట్లు తెలిపారు.ఈ యాత్రలోసింగం పద్మ, భీమనాతి ఉమారాణి, అనుమండ్ల పద్మావతి, బాలె శోభారాణి వడ్డ పెద్లి మనోహర, సింగం లతా కస్తూరి శైలజ గుండేటి పద్మ తదితరులు ఉన్నారు.

ఎక్స్‌టర్నల్ వాల్యుయేషన్ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి

-ఎస్‌టియు జగిత్యాల జిల్లా శాఖ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



పాఠశాల విద్యలో సమేటివ్ అసెస్‌మెంట్ (ఎస్ ఎ) పరీక్షలకు బాహ్య మూల్యాంకనం (ఎక్స్‌టర్నల్ వాల్యుయేషన్) ప్రవేశపెడుతూ పాఠశాల విద్యాశాఖ డైరెక్టరేట్ జారీ చేసిన ఏకపక్ష ఉత్తర్వులను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్ టి యు) జగిత్యాల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బైరం హరికిరణ్, పాలెపు శివరామకృష్ణ స్పష్టం చేశారు. స్థానిక విద్యానగర్ ఎస్ టి యు భవన్‌లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు.విద్యాహక్కు చట్టం (ఆర్ టి ఈ) లక్ష్యమైన భయం లేని నిరంతర సమగ్ర మూల్యాంకనం (సి సి ఈ) స్థానంలో ఎక్స్‌టర్నల్ విధానం తేవడం వల్ల విద్యార్థుల్లో మళ్లీ పాతకాలపు బోర్డు పరీక్షల భయం, మానసిక ఒత్తిడి పెరుగుతాయన్నారు. నిత్యం తరగతి గదిలో బోధించే ఉపాధ్యాయుడికే విద్యార్థి బలాలు, బలహీనతలపై స్పష్టత ఉంటుంది. సొంత టీచర్లను కాదని బయటివారితో మూల్యాంకనం చేయించడం ఉపాధ్యాయుల నైపుణ్యాన్ని శంకించడమేనని వారు వివరించారు. 1 నుంచి 8వ తరగతి వరకు ఖినోడిటెన్షన్‌ఖి అమల్లో ఉండగా, దాదాపు 10 కోట్ల అదనపు వ్యయంతో, విలువైన బోధనా సమయాన్ని వృథా చేస్తూ ఈ విధానాన్ని రుద్దడం నిరర్థకమని, ప్రజాధనం వృధా అని అన్నారు. ప్రభుత్వ ఆమోదం, నిపుణుల కమిటీ సిఫారసులు లేకుండా ఒక శాఖాధిపతి (డైరెక్టర్) రాష్ట్రస్థాయి విద్యా విధానాన్ని మార్చేలా ఏకపక్ష నిర్ణయం తీసుకోవడం అధికార పరిధి దాటడమే అని వారు పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసే ఈ నిర్ణయాన్ని విద్యాశాఖ వెంటనే ఉపసంహరించుకోవాలనీ , ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని సి సి ఇ విధానాన్ని యథావిధిగా కొనసాగించాలనీ అన్నారు . మార్పులు అవసరమైతే విద్యా నిపుణులు, ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి మాత్రమే నిర్ణయం తీసుకోవాలనీ సూచించారు.

పరిష్కార ప్రక్రియ వేగవంతం చేయాలి

-కమిషనర్ ప్రఫుల్ దేశాయ్

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:

సర్ నోటీసుల పరిష్కార ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని కరీంనగర్ నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ అధికారులను ఆదేశించారు. ఆదివారం నగరపాలక సంస్థ ఆవరణలోని కళాభారతిలో ఏర్పాటు చేసిన సర్ నోటీసుల విచారణ కౌంటర్లను ఆయన సందర్శించి పరిశీలించారు. పోలింగ్ బూత్‌ల వారీగా ఏర్పాటు చేసిన కౌంటర్లలో నోటీసుల పరిష్కార ప్రక్రియను, ఓటర్లు ధ్రువపత్రాలు సమర్పిస్తున్న తీరును కమిషనర్ పరిశీలించారు. సంబంధిత రిజిస్టర్‌లను తనిఖీ చేసి బీఎల్ఓలు, సూపర్‌వైజర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నోటీసులకు సంబంధించిన ధ్రువపత్రాల ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నోటీసులు జారీ చేసిన ప్రకారం పీఎల్‌ల వారీగా ఓటర్లు అవసరమైన ధ్రువపత్రాలను సమర్పించేలా బీఎల్ఓలు, సూపర్‌వైజర్లు చర్యలు తీసుకోవాలన్నారు. నోటీసుల పరిష్కారం కోసం నిర్ణయించిన తేదీల్లో హాజరుకాని వారికి సమాచారం అందించి, గడువులోగా ధ్రువపత్రాలు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఓటర్లు ధ్రువపత్రాలు సమర్పించిన వెంటనే



సంబంధిత ఆన్‌లైన్ ప్రక్రియను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సూచించారు. నోటీసులు జారీ అయినప్పటికీ నిర్ణయించిన తేదీల్లో హాజరుకాని వారి కోసం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సెప్టెంబర్ 22లోగా కళాభారతి ఆవరణలోని సంబంధిత కౌంటర్ల వద్ద ధ్రువపత్రాలు సమర్పించి, నోటీసులను పరిష్కరించుకొని ఆన్‌లైన్ ప్రక్రియను పూర్తి చేయించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆయాజ్, డిప్యూటీ కమిషనర్ వేణుమాధవ్, ఏఈఆర్వో రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

నీట్ పీజీ పరీక్ష ప్రశాంతం

- **మొత్తం 1471 మంది34 మంది గైర్హాజరు**
- **పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన**

జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

జిల్లాలో నిర్వహించిన నీట్ పీజీ -2026 పరీక్ష ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.పరీక్ష నిర్వహణను ఆదివారం కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం సంయుక్తంగా పర్యవేక్షించారు. జిల్లాలోని తిమ్మాపూర్ మండలం వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలో పరీక్షా కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ పోలీస్ కమిషనర్ ఏర్పాట్లు, భద్రతా చర్యలను పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థుల ప్రవేశం, భద్రతా తనిఖీలు, సీసీ కెమెరాల పర్యవేక్షణ, బయోమెట్రిక్ ధృవీకరణ, తాగునీరు, విద్యుత్ సరఫరా, వైద్య సదుపాయాలు, పారిశుద్ధ్య నిర్వహణ తదితర అంశాలను సమీక్షించారు.పరీక్ష సజావుగా జరిగేలా పోలీసు శాఖ ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయగా, ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో ప్రశాంత వాతావరణం నెలకొనేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేశాయి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్



చిత్రా మిశ్రా మాట్లాడుతూ నీట్ పిజి పరీక్ష నిర్వహణలో భాగస్వాములైన అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయడం వల్ల నీట్ పరీక్ష విజయవంతంగా పూర్తయిందని తెలిపారు. పరీక్ష సజావుగా సాగేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టామని చెప్పారు.పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ పరీక్ష పారదర్శక నిర్వహణకు అవసరమైన అన్ని భద్రతా చర్యలు చేపట్టామని, విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా పరీక్షలు రాసేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు.జిల్లాలోని మొత్తం 7 పరీక్షా కేంద్రాల్లో 1505 మంది అభ్యర్థులకు గాను 1471 మంది హాజరుకాగా, 34 మంది గైర్హాజరయ్యారు.పరీక్ష నిర్వహణలో జిల్లా విద్యాశాఖ అధికారులు, పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, పోలీసు అధికారులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో ప్రభుత్వ విప్

విజయ రమణారావు, మాజీ ఎమ్మెల్యే రసమయి

మానకొండూర్, ప్రభాతవార్త:

మండలంలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన రాపాక వసంత రమణయ్య(బీఆర్ఎస్ నేత, మృతుడి) కూతురు హిరణ్య నితిన్ వివాహ వేడు కలు గ్రామంలోని ఓ ఫంక్షన్ హాల్లో ఆదివారం నిర్వహించారు. వివా హ వేడుకల్లో పెద్దపెల్లి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ విజయ రమణారావు, మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, మాజీ జెడ్పీటీసిలు ఎడ్ల సుగుణాకర్, తాళ్ల పెల్లి శేఖర్ గౌడ్, పెద్దపల్లి మాజీ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, ఊ టూరు సొసైటీ మాజీ చైర్మన్ ముద్దసాని ప్రదీప్ రెడ్డి, ముత్యాల నరేష్, పలువురు నేతలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుకల్లో గ్రామ సర్పంచ్ ఎడ్ల సత్యనారాయణ, వేగురుపల్లి సర్పంచ్ పా



డాల సత్యనారాయణ, మాజీ సర్పంచ్ ముద్దసాని శ్రీధర్ రెడ్డి, ఉప సర్పంచ్ రాపాక ప్రవీణ్, ఎడ్ల సతీష్, ఎర్ర మల్లయ్య, రుద్రవరం ప్రభాకర్, వార్డు సభ్యులు, మండల నాయకులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్, ఉప సర్పంచ్

మానకొండూర్, ప్రభాతవార్త :

మండలంలో ని వెల్ది గ్రామంలో వడ్లూరి లక్ష్మయ్య (60) అనే దప్పు కళాకారుడు ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. ఆదివారం పెద్దకర్మ కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్, మండల సర్పంచుల పోరం అధ్యక్షుడు పెంచాల కిషన్ రావు, ఉప సర్పంచ్ రుద్రవరం సాయికుమార్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ముందుగా మృతుడి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు పాల్గొన్నారు.



కరీంనగర్ వార్త

'మన్ కీ బాత్' వీక్షించిన బీజేపీ శ్రేణులు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



ప్రధాని నరేంద్ర మోదీ 'మన్ కీ బాత్' ప్రోగ్రాం దేశ ప్రజల గుండెచప్పుడుగా మారిందని కరీంనగర్ బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం అన్నారు. ఆదివారంకరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రధాని ప్రసంగాన్ని వీక్షించారు.ఈ సందర్భంగా సాయిని మల్లేశం మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ ప్రతి నెలా అందించే 'మన్ కీ బాత్' సందేశం దేశ పౌరులందరిలో కొత్త ఉత్సాహాన్ని, దేశభక్తిని నింపుతోందన్నారు. కరీంనగర్ జిల్లా పరిధిలోని ప్రతి కార్యకర్త, ప్రతి పౌరుడు ప్రధాని మాటల నుండి ఎంతో స్ఫూర్తిని పొందుతున్నారని తెలిపారు. సమాజంలో మార్పు కోసం నిస్వార్థంగా పనిచేసే సామాన్యుల శ్రమను గుర్తించి, వారిని ఈ వేదిక ద్వారా ప్రధాని అభినందిస్తున్న తీరు అద్భుతమని కొనియాడారు. మోదీ ప్రసంగంలో ప్రస్తావించిన అంశాలను స్ఫూర్తిగా తీసుకుని, కరీంనగర్ జిల్లా పరిధిలో పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛత, స్థానిక ఉత్పత్తుల (వోకల్ ఫర్ లోకల్) ప్రోత్సాహం వంటి సేవా కార్యక్రమాలను క్షేత్రస్థాయికి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. బీజేపీ కార్యకర్తలందరూ గ్రామగ్రామాన ప్రజలను భాగస్వామ్యం చేస్తూ దేశ ప్రగతిలో భాగం కావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాసరావు, జిల్లా కోశాధికారి వైద రామానుజం, వేస్ట్ జోన్ అధ్యక్షుడు జాడి బాల్ రెడ్డి, వినీత్, దయ్యాల మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

జెండాపై కవిరాజు కవితా సంపుటి ఆవిష్కరణ

-పాల్గొన్న మేయర్, డిప్యూటీ మేయర్

కరీంనగర్ కల్చరల్, ప్రభాతవార్త:



భారతీయ సనాతన సంస్కృతి, త్యాగం, జాతీయ సమైక్యతను చాటిచెప్పే అత్యుత్తమ దేశభక్తి కావ్యంగా జెండాపై కవిరాజు కవితా సంపుటి నిలిచిపోతుందని కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. ఆదివారం సాయంత్రం స్థానిక భగవతి పాఠశాలలో జాతీయ సాహిత్య పరిషత్ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కవితా సంపుటి ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై గ్రంథాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతృభూమి ప్రాశస్త్యాన్ని, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ఈ గ్రంథం చిరస్మరణీయం చేస్తోందన్నారు. 108 మంది కవుల రచనలతో రూపొందిన జెండాపై కవిరాజు సంపుటి యువతలో దేశభక్తి, జాతీయ భావాలను పెంపొందించేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్‌రావు మాట్లాడుతూ జాతీయ జెండా ఎగురవేసే వేళ ప్రతి భారతీయుడిలో ఉప్పొంగే దేశభక్తి, శౌర్యం, త్యాగనిరతికి ఈ సంకలనం అక్షరరూపమన్నారు. ప్రధానవక్త ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ కవులు భారతీయ సంస్కృతి, చారిత్రక వైభవాన్ని ప్రతిబింబించే రచనలు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వడ్లూరు ఆంజనేయరాజు, డాక్టర్ గండ్ర లక్ష్మణరావు, రమణారావు, జాతీయ సాహిత్య పరిషత్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గాజుల రవీందర్, రాష్ట్రీయ స్వయం సేవక్ బౌద్ధిక్ ప్రముఖ్ సామల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకానికి సొంత నిధులు జత

మానవత్వం చాటుకున్న శాలపల్లి ఇందిరానగర్ సర్పంచ్ కోడిగుటి ప్రవీణ్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



తల్లిదండ్రులను కోల్పోయి ఒంటరిగా జీవిస్తున్న ఓ నిరుపేద యువకుడి సొంతింటి కలను సాకారం చేసేందుకు ఓ సర్పంచ్ మానవత్వంతో ముందుకొచ్చారు. ప్రభుత్వ ఖిఇందిరమ్మ ఇల్లుఖి పథకం ద్వారా ఇల్లు మంజూరు చేయించడమే కాకుండా, నిర్మాణానికి అయ్యే అదనపు ఖర్చును సైతం తన సొంత జేబులోంచి భరిస్తూ ఆదర్శంగా నిలిచారు. హుజురాబాద్ మండలం శాలపల్లి ఇందిరానగర్ పరిధిలోని న్యూ ఇందిరానగర్ కాలనీలో ఈ ఘటన స్థానికుల ప్రశంసలు అందుకుంటోంది. న్యూ ఇందిరానగర్ కాలనీకి చెందిన రౌతు తరుణ్ చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయి అనాథగా మిగిలాడు. ఆర్థిక స్తోమత లేక సొంత ఇల్లు అతనికి పగటి కలగానే మిగిలింది. తరుణ్ దీనస్థితిని గమనించిన గ్రామ సర్పంచ్ కోడిగుటి ప్రవీణ్ అతనికి అండగా నిలవాలని నిశ్చయించుకున్నారు. అయితే ఇల్లు కట్టుకునే స్తోమత కూడా తరుణ్‌కు లేకపోవడంతో, ప్రభుత్వ సాయానికి తోడుగా తన సొంత నిధులను వెచ్చించి పూర్తి ఉచితంగా ఇంటిని నిర్మించి ఇవ్వడానికి సర్పంచ్ ముందుకొచ్చారు.

అట్టహాసంగా భూమిపూజ.. ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో ఆదివారం తరుణ్ ఇంటి స్థలంలో నిర్మాణ పనులకు లాంఛనంగా శ్రీకారం చుట్టారు. సర్పంచ్ ప్రవీణ్ ఆధ్వర్యంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దల సమక్షంలో కొబ్బరికాయ కొట్టి, ముగ్గు వేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... ప్రభుత్వ సంక్షేమ పథకాలను నిజమైన లబ్ధిదారులకు చేర్చడమే తమ లక్ష్యమన్నారు. అనాథ అయిన తరుణ్‌కు సొంతింటి కలను నెరవేర్చడం ఒక బాధ్యతగా భావించి, సొంత ఖర్చుతో ఇల్లు కట్టించి ఇస్తున్నట్లు తెలిపారు. లబ్ధిదారుడు తరుణ్ మాట్లాడుతూ..."నాకు తల్లిదండ్రులు లేరని... ఇల్లు కట్టుకునే స్తోమత లేదని... ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించడమే కాకుండా, సర్పంచ్ ప్రవీణ్ అన్న తన సొంత ఖర్చుతో ఇల్లు కట్టించి ఇవ్వడం నా జీవితంలో మరువలేని సహాయం," అని లబ్ధిదారుడు తరుణ్ కన్నీటిపర్యంతమయ్యాడు. ప్రజా ప్రతినిధి అంటే పదవిలో ఉండటం మాత్రమే కాదని, ఆపదలో ఉన్నవారికి ఆసరాగా నిలవడమేనని సర్పంచ్ నిరూపించారని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఉద్యమాల ద్వారానే
కార్మిక హక్కులకు రక్షణ కలుగుతుంది

హమాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సామ్రాజ్యం

జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త:



ప్రజాస్వామ్య దేశంలో కార్మిక హక్కులకు భంగం వాటిల్లినప్పుడు ఉద్యమాల ద్వారానే శ్రమకు తగ్గ ఫలితాల కోసం కార్మికులు కలిసికట్టుగా ఉద్యమించాలని, అప్పుడే కార్మికుల హక్కులు వర్ధిల్లుతుందని తెలంగాణ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గుంటి సామ్రాజ్యం అన్నారు. ఆదివారం జమ్మికుంట కాటన్ మార్కెట్ ఆవరణలో కరీంనగర్ పాత జిల్లా పరిధిలోని హమాలీ కార్మికుల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు గుంటి సామ్రాజ్యం హాజరై మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల న్యాయమైన కోరికలను నేరవేర్చడంలో విఫలమయ్యారని, శ్రమకు తగ్గ ఫలితం లభించడం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేసారు. దేశంలో ఎక్కడైన కర్షకులు, కార్మికులు సుభిక్షంగా ఉంటేనే దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని అలాంటిది రైతాంగం అనేక సంక్షోభాలను ఎదుర్కొంటుందని, రైతాంగంతో పాటు సంవత్సరాల తరబడి హామీలీ కార్మికులు కనీస సౌకర్యాలకు నోచుకోవడం లేదని సామ్రాజ్యం అవేదన వ్యక్తం చేసారు. ఇప్పటికైన రాష్ట్ర వ్యాప్తంగా అనేక రంగాలలో హామాలీ కార్మికులుగా పనిచేస్తున్న వారిని గుర్తించి వారి న్యాయపరమైన డిమాండ్‌లను నేరవేర్చాలని సామ్రాజ్యం విజ్ఞప్తి చేసారు. హామాలీ కార్మికుల కుటుంబాలకు విద్య, వైద్యం, నివాసం, భీమా సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేసారు. జమ్మికుంట ఎఫ్ఎస్ఐ, కేంద్ర, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్మికులు అధిక సంఖ్యలో హాజరుకాగా, తెలంగాణ వర్కర్స్ హామాలీ యూనియన్ ఉపాధ్యక్షులు సంపత్, పెద్దపల్లి జిల్లా హామాలీ అధ్యక్షులు భూమయ్య, జమ్మికుంట ఎఫ్‌సిఐ కార్మికులు, కార్మిక సంఘాల ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరైయ్యారు.

19వ వార్డులో కౌన్సిలర్ దౌర్జన్యం

చావుబతుకుల్లో బాధితుడు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డుకు చెందిన గోస్కుల సత్యనారాయణ ఇంటి నిర్మాణం చేపట్టగా, అదే వార్డు కౌన్సిలర్ గోస్కుల రాజ్‌కుమార్ గత నాలుగు నెలలుగా అడ్డుకుంటూ వేధిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.మున్సిపల్ సిబ్బందిని పంపి పనులు నిలిపివేయించడం, సామగ్రి సీజ్ చేయించడం వంటి చర్యలతో తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని బాధితుడు గతంలోనే మున్సిపల్ చైర్ పర్సన్, కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినట్లు స్థానికులు తెలిపారు. మనస్తాపానికి గురైన సత్యనారాయణ శనివారం సాయంత్రం బతుకమ్మ సొళ్ల వద్ద ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. స్థానికులు గమనించి హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, పరిస్థితి విషమంగా ఉండటంతో జమ్మికుంట ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం బాధితుడి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని వైద్యులు తెలిపారు. కాగా బాధిత కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్ లో కౌన్సిలర్ గోస్కుల రాజ్ కుమార్ పై ఫిర్యాదు చేశారు.

నిరక్ష్యం నీడలో గణిత ల్యాబ్స్..
అధికారుల తీరుపై టిజి బిటిఎఫ్ ఆగ్రహం

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



కరీంనగర్‌జిల్లా ఉమ్మడి జమ్మికుంట మండలంలోని పలు ఉన్నత పాఠశాలల్లో "గణిత ల్యాబ్స్" లేకపోవడం పట్ల గణిత ఉపాధ్యాయుడు, టిజి బిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రాం. రాజయ్య తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు అధికారుల వైఫల్యాన్ని ఎత్తిచూపుతూ ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గణిత బోధనా సమయంలో యాక్టివిటీ కృత్యాలు, బోధనోపకరణాల (ఎగ్జిబిట్స్) ద్వారా విద్యార్థుల్లో నైపుణ్యాలను (స్కిల్స్) పెంపొందించేందుకు ఈ ల్యాబ్స్ అత్యంత కీలకం అని అన్నారు.అయితే విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ పూర్తిగా కొరవడటంతో ల్యాబ్స్ లేకుండానే పాఠశాలలు బోసిపోతున్నాయని ఆయన విమర్శించారు. ఈ విషయాన్ని పలుమార్లు ప్రధానోపాధ్యాయుల దృష్టికి తీసుకెళ్లినా వారు పెడచెవిన పెడుతున్నారని వాపోయారు. మండల విద్యాశాఖ అధికారుల వైఫల్యం వల్లే ఈ పరిస్థితి నెలకొందని మండిపడ్డారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నవీన్ నికోలస్, కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, డీఈఓ చైతన్య జైనీ తక్షణమే స్పందించాలని కోరారు. అన్ని ఉన్నత పాఠశాలల్లో వెంటనే గణిత ల్యాబ్స్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని, నిరక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రధానోపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

హుజూరాబాద్ వార్త



అనుమాండ్ల శోభారాణికి డాక్టరేట్

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



సామాజిక సేవా రంగంలో వికలాంగుల బాలల హక్కుల కోసం అనేక సంవత్సరాలుగా విశేష సేవలందిస్తున్న స్పందన సేవా సొసైటీ అధ్యక్షురాలు, రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ మాజీ సభ్యురాలు అనుమాండ్ల శోభారాణికి డాక్టరేట్ లభించింది. న్యూజెర్సీ యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ ఇటీవల పాండిచ్చేరిలో నిర్వహించిన నిర్వహించిన కార్యక్రమంలో శోభారాణికి డాక్టరేట్ ప్రధానం చేశారు. హుజురాబాద్ ప్రాంతానికి చెందిన శోభారాణి స్వయంగా దివ్యాంగురాలైన మొక్కవోని ధైర్యంతో అన్ని అడ్డంకులను ఎదుర్కొని ఉన్నత విద్యను అభ్యసించి తనలాగా మరొక దివ్యాంగులు ఇబ్బంది పడరాదనే ఉద్దేశంతో వారికోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టింది. మహిళల అభ్యున్నతి కోసం బాలల హక్కుల కోసం ఆమె కృషి చేసింది. ఆమెకు డాక్టరేట్ రావడం పట్ల పలువురు హుజురాబాద్ ప్రాంత వాసులు హర్షం వ్యక్తం చేశారు.

హుజురాబాద్ లో జాతీయ పతాకావిష్కరణ

హుజురాబాద్ టౌన్, ప్రభాతవార్త:



హుజురాబాద్ పట్టణంలో ఆదివారం సేవాదళ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ సేవాదళ్ పతాకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ గీతాలాపన చేశారు. అనంతరం హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు నరెడ్ల వినోద్‌రెడ్డి మాట్లాడుతూ... పార్టీ ఆదేశాల మేరకు సేవాదళ్ పతాకాన్ని ఆవిష్కరించామని, కాంగ్రెస్ పార్టీ దేశానికి చేసిన సేవలను మరొకసారి ప్రజలకు గుర్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మేకల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కమలాపూర్ మండల అధ్యక్షులు శనిగరపు రమేష్, ఇల్లందకుంట మండల సేవాదళ్ అధ్యక్షులు గంధం రవి, చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు బండారి సదానందం, సీనియర్ నాయకులు ఖాజీపేట శ్రీనివాస్, చింత శ్రీనివాస్, కౌన్సిలర్ గోస్కుల రాజ్ కుమార్, సోషల్ మీడియా ఇంచార్జి మిడిదొడ్డి రాజు,సంగెం శ్రీనివాస్, సందమల్ల బాబు, దుబాసి బాబు, కందుల సందీప్, మేకల మల్లేశం, అజ్జు, ఉమా శంకర్, అజయ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

కాల్వల రహదారులు
బురదమయము ఇబ్బందుల్లో రైతులు

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలంలోని డిబిఎం 6,7 లతో తదితర కెనాల్ కాల్వల రహదారులు చినుకు పడితేనే పంట పొలాలకు వెళ్లాలంటే ఇబ్బందులు ఎదుర్కోనటున్నామని రైతులు అంటున్నారు. తమ పంట పొలాలకు కాలినడక, ట్రాక్టర్ల ద్వారా పనులకు, ఎరువులు తీసుకోవడానికి వెళ్లాలంటే నరకయాతన పడుతున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని డిబిఎం 6 పరిధిని రెడ్డిపల్లి పోతిరెడ్డిపల్లి వరకు, అదే విధంగా డిబిఎం7 పరిధిలోని బొంతుపల్లి నుండి మల్లన్నపల్లి వరకు ఉన్న కాల్వల రహదారులు మరమ్మతులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

స్మార్ట్ రేషన్ కార్డులతో ప్రజలకు మరింత సులభంగా ప్రభుత్వ సేవలు

నిట్టూరు సర్పంచ్ ఆకుల సువర్ణ శ్రీనివాస్

గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:

స్మార్ట్ రేషన్ కార్డులతో ప్రజలకు మరింత సులభంగా ప్రభుత్వ సేవలు అందుబాటులోకి వస్తాయని నిట్టూరు సర్పంచ్ ఆకుల సువర్ణ శ్రీనివాస్ అన్నారు. పెద్దపల్లి మండలం నిట్టూరు గ్రామంలో రేషన్ కార్డు లబ్ధిదారులకు డిజిటల్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ ఆకుల సువర్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని రేషన్ కార్డు లబ్ధిదారులందరికీ డిజిటల్ కార్డులు అందజేస్తున్నట్లు తెలిపారు. ఆదివారం సెలవు రోజైనప్పటికీ ప్రజలకు ఇబ్బంది కలగకుండా కార్డుల పంపిణీ చేపట్టినట్లు పేర్కొన్నారు. గ్రామానికి ఇంకా కొన్ని డిజిటల్ రేషన్ కార్డులు రావాల్సి ఉందని, వాటిని కూడా త్వరగా అందించాలని అధికారులను కోరారు. పాత రేషన్ కార్డు లబ్ధిదారులకు సైతం డిజిటల్



కార్డులు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి జనగామ శరత్‌బాబు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి కార్డు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆరెపల్లి వెంకట్రాజ్యం, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

పదోన్నతితో బాధ్యత పెరుగుతుంది

న్యాయవాదులు నిరంతరం నైపుణ్యాన్ని పెంచుకోవాలి

సీనియర్ న్యాయవాదుల సూచనలు పాటించాలి : శ్రీనిజ కోహిర్కర్

గోదావరిఖని, ప్రభాతవార్త:



పదోన్నతి రావడంతో బాధ్యత మరింత పెరుగుతుందని పెద్దపల్లి జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి శ్రీనిజ కోహిర్కర్ అన్నారు. జూనియర్ సివిల్ జడ్జి నుంచి సీనియర్ సివిల్ జడ్జిగా పదోన్నతి పొందిన సందర్భంగా గోదావరిఖని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి అదనపు జిల్లా న్యాయస్థాన ఆవరణలో ఆమెకు ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. న్యాయవాద వృత్తిలో రాణించాలంటే నిరంతరం కొత్త విషయాలను నేర్చుకుంటూ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. న్యాయవరమైన అంశాలపై లోతైన అవగాహన సాధించడంతో పాటు, వృత్తిలో అనుభవం ఉన్న సీనియర్ న్యాయవాదుల సలహాలు, సూచనలు తీసుకోవడం ద్వారా



మరింత మెరుగైన ఫలితాలు సాధించవచ్చన్నారు. న్యాయవాద వృత్తి బాధ్యతాయుతమైనదని, వృత్తివరమైన విలువలను కాపాడుకుంటూ ముందుకు సాగాలని పేర్కొన్నారు.జూనియర్ నుంచి సీనియర్ సివిల్ జడ్జిగా పదోన్నతి పొందిన శ్రీనిజ కోహిర్కర్‌ను బార్ అసోసియేషన్ ప్రతినిధులు, న్యాయవాదులు ఘనంగా సన్మానించారు. శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.

న్యాయవాదుల సమక్షంలో..

బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బల్మూరి అమరేందర్‌రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అదనపు జిల్లా ఏజీపీ శాంతన్‌కుమార్, ప్రధాన కార్యదర్శి గుజ్జేటి సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శి కుమార్ ముచ్చకుర్తి, మహిళా ప్రతినిధి ముక్కెర అంజలి, క్రీడా, సాంస్కృతిక కార్యదర్శి అసంపల్లి రవీందర్, గ్రంథాలయ కార్యదర్శి గజ్జెల ప్రసన్న, న్యాయవాదులు జవ్వాజి శ్రీనివాస్, జాగిరి రాజయ్య, చిదురల రమేష్, షానవాజ్, దాట్ల కిరణ్‌కుమార్, మార్కాపురి తిలక్, సీనియర్ న్యాయవాదులు కిషన్‌రావు, కొసన శ్రీనివాసరావు, సిరిగ సంజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబరు 1 నుంచి మండల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) క్రీడా పోటీలకు సుల్తానాబాద్ పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల వేదిక కానుంది. సెప్టెంబరు 1, 2, 3 తేదీల్లో మూడు రోజులపాటు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నట్లు మండల ఎస్‌జీఎఫ్ కార్యదర్శి తాండ్ర ప్రణయ్ తెలిపారు.సెప్టెంబరు 1న బాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నారు. సెప్టెంబరు 2న బాలురకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు జరగనున్నాయి. సెప్టెంబరు 3న బాలబాలికలకు అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఉదయం 9 గంటలకు రిపోర్టింగ్‌పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు తప్పనిసరిగా తమ ఎలిజిబిలిటీ ఫారంతో ఉదయం 9 గంటలకు ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో రిపోర్టు చేయాలని ఎస్‌జీఎఫ్ కార్యదర్శి తాండ్ర ప్రణయ్ సూచించారు. క్రీడాకారులు నిర్ణీత సమయానికి హాజరై పోటీల్లో పాల్గొనాలని కోరారు. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను తదుపరి స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.

ప్రతి ఇంటికి స్వచ్ఛమైన రక్షిత నీరు
అందించడమే లక్ష్యం

సర్పంచ్ నర్ల కనకమ్మ పోలు రాజు

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:



గ్రామంలోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన రక్షిత నీరు అందించడం తమ లక్ష్యమని సర్పంచ్ నర్ల కనకమ్మ పోలు రాజు అన్నారు. పెద్దపల్లి మండలంలోని పెద్దకల్వల గ్రామంలో నూతన మిషన్ భగీరథ పైప్‌లైన్ ఎక్స్‌టెన్షన్ పనులను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజల త్రాగునీటి అవసరాలను తీర్చేందుకు అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. ప్రజల అవసరాలకు ప్రాధాన్యత ఇస్తూ, గ్రామాభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పర్స లక్ష్మీ శంకర్, వార్డు సభ్యులు జక్కుల రుక్మమ్మ లక్ష్మీనారాయణ, బత్తుల సతీష్, చెవుల తిరుపతి, నర్ల కళ్యాణ్, ఉప్పు మంజుల సతీష్, కాలింగల శ్రీనివాస్, కల్వల శ్రీనివాస్, నర్ల పద్మ తదితరులున్నారు.

అనుమానస్పదంగా బిల్ కలెక్టర్ మృతి

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 30,ప్రభాత వార్త:



అనుమానాస్పదంగా బిల్ కలెక్టర్ మృతి చెందిన ఘటన ఎల్లారెడ్డిపేటలో చోటుచేసుకుంది.. ముస్తాబాద్ మండలంలోని గోపాల్ పల్లి గ్రామపం చాయతీలో బిల్ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న నవీన్ అనుమా నస్పదంగా ఎల్లారెడ్డిపేటలోని నివాసముంటున్న ఇంట్లో మృతి చెందాడు.. తన భార్య రాఖీలు కట్టేందుకు పుట్టింటికి వెళ్లిన అనంతరం ఈ ఘటన జరిగినట్లు సమాచారం.. కాగా నవీన్ గతంలో ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామపంచాయతీలో విధులు నిర్వహించాడు. జరిగిన ఘటనపై కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీస్ లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

ఇసుక ట్రాక్టర్ పట్టివేత.. కేసు నమోదు.

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 30,ప్రభాత వార్త:

ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ గ్రామ శివారులో ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను పట్టుకొని ట్రాక్టర్ యజమాని శీతల నరేష్ గ్రామం నారాయణపూర్ డ్రైవర్ కూడెల్లి రాజు గ్రామం నారాయణపూర్ అను ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎల్లారెడ్డిపేట ఎస్సై రమేష్ తెలిపారు ఎవరైనా ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలించినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడును అని తెలిపారు.



యాదవ సామాజిక వర్గం
అభివృద్ధి, సంక్షేమానికై కృషి

చందపల్లి గ్రామ యాదవ సంఘం అధ్యక్షుడిగా అర్జున్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



యాదవ సామాజిక వర్గం అభివృద్ధి, సంక్షేమానికై తనవంతు సాయ శక్తుల కృషి చేస్తానని చందపల్లి గ్రామ యాదవ సంఘం నూతన అధ్యక్షుడు రాజం అర్జున్ యాదవ్ అన్నారు. పెద్దపల్లి మండలంలోని చందపల్లి గ్రామ యాదవ్ సంఘం అధ్యక్షుడిగా రాజం అర్జున్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామంలోని యాదవ్ సంఘం సభ్యుల సమక్షంలో నిర్వహించిన ఎన్నికల ప్రక్రియలో అర్జున్ యాదవ్‌ను అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అర్జున్ యాదవ్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన యాదవ్ సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం ఐక్యతకు కృషి చేస్తూ, గ్రామంలోని యాదవ్ కుటుంబాల సమస్యలను పరిష్కరించేందుకు అందరినీ కలుపుకొని ముందుకు సాగుతానని ఆయన తెలిపారు. అర్జున్ యాదవ్ ఎన్నిక పట్ల పలువురు యాదవ్ సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేసి, అభినందనలు తెలిపారు.

యాదవ సంఘం మండల అధ్యక్షులుగా వేల్పుల ఐలయ్య

ఓదెల,ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని మారుతి పంక్షన్ హాల్ లొ అఖిలభారత యాదవమహాసభ ఉమ్మడి జిల్లా ఎన్నికల సమన్యాయ కర్త మేకల మల్లేశం యాదవ్,పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సందనవేనా రాజేందర్ యాదవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి పెగడ రమేష్ యాదవ్,వేల్పుల నాగరాజు యాదవ్,యాదవ చరిటేబుల్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి గొడుగు రాజాకొమురయ్య యాదవ్, సంఘం మండల అధ్యక్షులు కావటి రాజు యాదవ్ తోపాటు ముఖ్య అతిథి మాజీ జెడ్పిటిసి గంట రాములు యాదవ్ లు పాల్గొని ఓదెల మండల యాదవ సంఘం నూతన కమిటీని ఎన్నుకోగా మండల అధ్యక్షులుగా వేల్పుల ఐలయ్య యాదవ్, పిట్టల ఎల్లయ్య పల్లె ఉప అధ్యక్షులు బండారి శ్రీనివాస్ యాదవ్,పొలం మల్లయ్య యాదవ్,జంగా కనుకయ్య యాదవ్,పొలం మల్లయ్య యాదవ్,మ్యాకల వెంకటేష్ యాదవ్,సింగరావేనా చిన్న ఓదెలుయాదవ్,ఓజ్జే శ్రీనివాస్ యాదవ్ కార్యదర్శులు గా మ్యాకల వెంకటేష్ యాదవ్ ముత్యాల తిరుపతి యాదవ్.మ్యాకల సమ్మయ్య.సహాయ కార్యదర్శి జక్కుల రాజు యాదవ్.గుండేటి ఐలయ్య యాదవ్ .కోశాధికారిగా బండ రాజు యాదవ్.కార్యవర్గ సభ్యులుగా జక్కుల రాజమల్లు యాదవ్.నల్లగషా రాజుయాదవ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ సంగం అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

ఢిల్లీకి తరలిన సిపిఐ నాయకులు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

దేశ రాజధాని ఢిల్లీకి పెద్దపల్లి నుంచి సిపిఐ నాయకులు ఆదివారం తరలి వెళ్లారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ సెప్టెంబర్ 1న సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఢిల్లీ రామ్ లీలా మైదానంలో జరిగే మహాధర్నాలో వీరు పాల్గొననున్నారు. తరలివెళ్లిన వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, నాయకులు గోషిక మోహన్, కోడెం స్వామి, ఆరేపల్లి మానస్ తదితరులున్నారు.



విలాసాగర్ లో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం

పేదల సొంతింటి కల సహకారంవిలాసాగర్ సర్పంచ్ ఏనుగుల కనకయ్య

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయిన్ పల్లి మండలం విలాసాగర్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి పథకం ద్వారా నిర్మించిన నూతన గృహానికి ఘనంగా గృహప్రవేశ కార్యక్రమం విలాసాగర్ సర్పంచ్ ఏనుగుల కనకయ్య ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇంటి పథకము ద్వారా గ్రామానికి చెందిన వెదిరే వెంకవ్వ వెదిరే మల్లేశం, పావని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కి కృతజ్ఞతలు తెలిపారు. ఇందిరమ్మ ఇంటి పథకం ద్వారా విధిర వెంకయ్య కుటుంబ సభ్యులు తమ సొంత ఇంటి కలను సహకారం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఈ ప్రారంభోత్సవ మహోత్సవానికి విచ్చేసిన సర్పంచ్ మాట్లాడుతూ పేదలకు సొంత ఇల్లు కలను నిజం చేస్తూ ప్రజా సంక్షేమ పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ఇంటి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు

మల్లాపూర్, ప్రభాతవార్త:



నడికుడా గ్రామంలో ఆదివారం గ్రామ దేవతలతో పాటు మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని గంగలీలు, నైవేద్యాలు సమర్పించారు. గ్రామంలో సుఖశాంతులు, పాడిపంటల సమృద్ధి, ప్రజల ఆయురారోగ్యాల కోసం ప్రార్థించారు. సామూహిక పూజలతో గ్రామంలో ఆధ్యాత్మిక శోభ, పండుగ వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో సర్పంచ్ తూర్పు సమత రాజేష్, ఉపసర్పంచ్ మారుతి, పురోహితులు దేవుడు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ అమరేశ్వర్ మాతృమూర్తి మృతి పట్ల చైర్మన్ లింబాద్రి సంతాపం

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:



ప్రముఖ మీనాక్షి హాస్పిటల్ అధినేత డాక్టర్ అమరేశ్వర్ మాతృమూర్తి పట్నాల మీనాక్షిశనివారం మృతి చెందారు.ఆమె మృతి పట్ల మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి సంతాపం వ్యక్తం చేశారు. జగిత్యాలలోని అమరేశ్వర్ నివాసానికి చైర్మన్ లింబాద్రి ఆదివారం చేరుకుని మీనాక్షి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ అమరేశ్వర్,కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి,సంతాపం తెలిపారు. మీనాక్షిమృతి కుటుంబానికి తీరని లోటని, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు.

బాధిత కుటుంబానికి ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శ

చందుర్తి : ప్రభాతవార్త



చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ఎడ్ల నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబాన్ని బీఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు. వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగు మనోహర్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. మనోహర్ రెడ్డి వెంట స్థానిక సర్పంచ్ శంకర్, మాజీ సర్పంచ్ దుమ్ము అంజయ్య, ఉప సర్పంచ్ ఎడ్ల హరీష్ నాయకులు నల్లపు దివాకర్, ముద్దసాని వెంకటేష్, ఎండీ మోలానా, గడిగొప్పుల రవి, గాలిపెల్లి వెంకటేష్ తదితరులు ఉన్నారు,

చైర్మన్ లింబాద్రిని సన్మానించిన ప్రముఖ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ

మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త:



ప్రముఖ రచయిత, గేయ రచయిత, గాయకుడు సుద్దాల అశోక్ తేజ ఆదివారం మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి నీ ఘనంగా సన్మానించారు. పట్టణంలోని మున్సిపల్ చైర్మన్ నివాసంలో సుద్దాల అశోక్ తేజ చైర్మన్ మైలారపు లింబాద్రి ని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు, అనంతరం ఇరువురు ఆత్మీయంగా మాట్లాడుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ లింబాద్రి మాట్లాడుతూ ప్రముఖ రచయిత, గేయ రచయిత, గాయకుడు సుద్దాల అశోక్ తేజ తనను సన్మానించడం ఆనందదాయకమన్నారు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

రోడ్డు ప్రమాదాల నివారణ ప్రత్యేక చర్యలు

చందుర్తి ఎస్సై రమేష్

చందుర్తి: ప్రభాతవార్త



రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు చందుర్తి ఎస్ఐ,జిల్లెల రమేష్ అన్నారు.చందుర్తి మండలం లింగంపేట గ్రామంలోని



ఇటీవల రోడ్డు ప్రమాదం జరిగి నలుగురు మృత్యువాత పడగా ప్రమాదాలకు అవకాశం ఉన్న బ్లాక్ స్పాట్ వద్ద రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా రాత్రి వేళల్లో వాహనదారులకు స్పష్టంగా కనిపించేలా రిఫ్లెక్టివ్ రేడియం స్టిక్కర్ల ను ఆదివారం అతికించారు, రహదారి పక్కన పెరిగిన పొదలు, పిచ్చి మొక్కలను తొలగించి వాహనదారులకు మెరుగైన దృశ్య మానత కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరగకుండా వాహనదారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ప్రవీణ్, తిరుపతి పాల్గొన్నారు.

చొప్పదండి వార్త



పదవి విరమణ పొందిన ఏఎస్ఐ శ్రీనివాస్ ను సన్మానించిన చిన్ననాటి మిత్రులు

మల్యాల,ప్రభాతవార్త:



మల్యాల పోలీస్ స్టేషన్ కు చెందిన కొండగట్టు అంజన్న ఆలయంలో ఔట్ పోస్ట్ లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ పదవీ విరమణ సందర్భంగా ఆయనను ఆదివారం చిన్ననాటి మిత్రులు కలిసి కొండగట్టు దేవాలయంలో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ మేరకు చొప్పదండి ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 1983 టెన్త్ బ్యాచ్ కు చెందిన శ్రీనివాస్ కొండగట్టు దేవస్థానం లో సమర్థ వంతంగా విధులు నిర్వహిస్తూ పదవి విరమణ పొందడంతో కొండగట్టుకు చేరిన చిన్ననాటి మిత్రులు శ్రీనివాస్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వేంసాని రవీందర్ యాదవ్, తుమ్మ ఆనందం, కంది రాజేందర్, మొలుమూరి రాజేందర్, అనుమల్ల ప్రభాకర్, కాసుగంటి మురళీకృష్ణ రావు, మహానుభావు శ్రీనివాస్, కొక్కుల కృష్ణ హరి, పూదరి లక్ష్మయ్య, కట్ట నరేందర్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

పాక్స్ పాలకవర్గం రైతులకు అందుబాటులో సేవలందించాలి

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

మల్యాల,ప్రభాతవార్త:



ప్రభుత్వం నియమించిన సింగిల్ విండో పాలకవర్గం రైతులకు అందుబాటులో సేవలందించాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు, మల్యాల మండలం పోతారం సింగిల్ విండో చైర్మన్ గా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన కొల్లూరి గంగాధర్ తోపాటు పాలక వర్గ సభ్యులను ఆదివారం గ్రామంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ ఆశీర్వాద సభలో ఎమ్మెల్యే సత్యం అభినందించారు, ప్రజా పాలన ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని,పాలకవర్గం వ్యవసాయ రంగ అభివృద్ధికి రైతులకు సేవలందించాలన్నారు,గ్రామ అభివృద్ధితోపాటు, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు,ఈ సందర్భంగా, చైర్మన్ గంగాధర్ తోపాటు డైరెక్టర్లను ఎమ్మెల్యే అభినందించారు,కార్యక్రమంలో మండలంలోని పలువురు సర్పంచు లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు,

ప్రమాద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర,ప్రభాతవార్త:



గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలో కరీంనగర్ జాతీయ రహదారి పై ఆటోను కోళ్ల వ్యాను ఢీకొన్న ప్రమాదంలో గంగాధర మండలం మంగపేట గ్రామానికి చెందిన లింగాల దేవమ్మ అనే మహిళ మృతి చెందింది. పలువురు మహిళలు గాయపడగా కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి, మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రమాద విషయాన్నీ తెలుసుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. ప్రమాద బాధితులకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందజేయాలని వైద్యులకు సూచించారు.

అధిష్టానం చూపు.. ఆది శ్రీనివాస్ వైపు..వచ్చే వారంలోనే మంత్రి పదవిపై నిర్ణయం?

వేములవాడ రూరల్ ,ప్రభాతవార్త:

వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు మంత్రి పదవి దక్కే అవకాశాలపై రాజకీయ వర్గాల్లో చర్చ జోరందుకుంది. వచ్చే వారంలోనే మంత్రివర్గ విస్తరణకు సంబంధించి కీలక నిర్ణయం వెలువడే అవకాశం ఉందన్న ప్రచారం నేపథ్యంలో ఆదిశ్రీనివాస్ పేరు ప్రధానంగా వినిపిస్తోంది.దీంతో వేములవాడ నియోజకవర్గంతో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనూ రాజకీయ ఆసక్తి నెలకొంది.



రైతు కుటుంబం నుంచి రాజకీయప్రస్థానం:

రైతు కుటుంబం నుంచి రాజకీయాల్లోకి వచ్చిన ఆది శ్రీనివాస్.ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని ఆయన అనుచరులు చెబుతున్నారు.నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ, స్థానిక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో చురుకైన పాత్ర పోషిస్తున్నారనే అభిప్రాయం ఉంది.ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించడంతో పాటు, ప్రభుత్వ విప్‌గా పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాల సమన్వయంలో కీలకంగా వ్యవహరిస్తున్నారని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలోనే భవిష్యత్‌లో ఆయనకు మరింత కీలక బాధ్యతలు అప్పగించే అంశంపై అధిష్టానం పరిశీలన చేస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది.

వేములవాడకు మంత్రి పదవి వస్తే:

వేములవాడ నియోజకవర్గానికి మంత్రి పదవి దక్కితే అభివృద్ధి పనులకు మరింత ఊతం లభిస్తుందని స్థానికంగా ఆశాభావం వ్యక్తమవుతోంది. ఇప్పటికే నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పలు సమస్యలు, అభివృద్ధి అవసరాలు, మౌలిక వసతుల అంశాలపై ప్రజలు దృష్టి సారిస్తున్నారు. మంత్రిపదవి లభిస్తే నియోజకవర్గానికి ప్రత్యేక ప్రాధాన్యత లభించడంతో పాటు, ప్రభుత్వ స్థాయిలో కీలక నిర్ణయాలను వేగంగా తీసుకురావడానికి అవకాశం ఉంటుందని ఆది శ్రీనివాస్ అనుచరులు భావిస్తున్నారు.ముఖ్యంగా వేములవాడ కు ఉన్న ఆధ్యాత్మిక, పర్యాటక ప్రాధాన్యత దృష్ట్యా అభివృద్ధి కార్యక్రమాలను మరింత విస్తరించవచ్చనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

సామాజిక, ప్రాంతీయ సమీకరణాలే కీలకం:

మంత్రివర్గ విస్తరణలో కేవలం వ్యక్తిగత రాజకీయ ప్రాధాన్యత మాత్రమే కాకుండా సామాజిక, ప్రాంతీయ సమీకరణాలు కూడా కీలకంగా మారనున్నాయి. వివిధ ప్రాంతాలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించే క్రమంలో వేములవాడకు అవకాశం కల్పించే అంశం కూడా పరిశీలనలో ఉందన్న ప్రచారం రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది.ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు మంత్రి వర్గంలో ప్రాతినిధ్యం, నియోజకవర్గాల సమతుల్యత,పార్టీకి భవిష్యత్‌లో రాజకీయంగా ఉపయోగపడే నాయకత్వాన్ని ప్రోత్సహించడం వంటి అంశాలు అధిష్టానం పరిశీలనలో ఉండే అవకాశం ఉందని పార్టీ వర్గాలు అంటున్నాయి.

అధిష్టానం నిర్ణయంపైనే ఉత్కంఠ:

వచ్చే వారంలో మంత్రివర్గ విస్తరణపై కీలక చర్చలు జరిగే అవకాశం ఉందన్న వార్తల నేపథ్యంలో ఆది శ్రీనివాస్ పేరు మరోసారి తెరపైకి రావడం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే ఇప్పటివరకు మంత్రి పదవిపై ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. అధిష్టానం తుది నిర్ణయం తీసుకునే వరకు వస్తున్న వార్తలను రాజకీయ చర్చగానే చూడాల్సి ఉంటుంది. మంత్రి పదవి విషయంలో అధిష్టానం నుంచి ఎప్పుడు సంకేతాలు వస్తాయా అని ఆది శ్రీనివాస్ అనుచరులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఒకవేళ ఆయనకు మంత్రివర్గంలో చోటు దక్కితే వేములవాడ రాజకీయాల్లోనే కాకుండా ఉమ్మడి జిల్లాలోనూ ఆయన రాజకీయ ప్రాధాన్యత మరింత పెరిగే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

వచ్చే వారమే కీలకమా?

ఇప్పటికే మంత్రివర్గ విస్తరణపై ఊహాగానాలు ఊపందుకోవడంతో ఎమ్మెల్యేలు, ఆశావహులు, వారి అనుచరుల్లో ఉత్కంఠ నెలకొంది. ఈ నేపథ్యంలో ఆది శ్రీనివాస్‌కు సంబంధించిన నిర్ణయం కూడా వచ్చే వారంలోనే వెలువడుతుందా? లేదా మరికొంత కాలం వేచి చూడాల్సి వస్తుందా? అన్నది ఆసక్తికరంగా మారింది. అధిష్టానం తుది నిర్ణయం తీసుకునే వరకు అనేక పేర్లు తెరపైకి వచ్చే అవకాశం ఉన్నప్పటికీ.. ప్రస్తుతం వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేరు మాత్రం రాజకీయ వర్గాల్లో ప్రత్యేకంగా చర్చనీయాంశంగా మారింది. దీంతో ఈసారి "వేములవాడకు మంత్రి పదవి దక్కుతుందా ? " అన్న ప్రశ్న కు సమాధానం కోసం నియోజకవర్గ ప్రజలు,పార్టీ శ్రేణులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

నిరుపేదల ఆత్మగౌరానికి ప్రతీక ఇందిరమ్మ గృహాలు

- ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్

చందుర్తి: ప్రభాతవార్త



నిరుపేదల ఆత్మగౌరవానికి ప్రతీక ఇందిరమ్మ గృహాలు అని. గత పది సంవత్సరాలు పాలించిన ప్రభుత్వం గ్రామాలలో ఏ ఒక్కరికి కూడా సొంత ఇంటిని నిర్మించిన దాఖలు లేవని వేములవాడ ఎమ్మెల్యే. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండలం దేవుని తండా లో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి గృహప్రవేశ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని, అర్హులైన ప్రతి కుటుంబానికి గృహ వసతి కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ పథకం ద్వారా అనేక మంది నిరాశ్రయులకు సొంతింటి కళ నిజం చేసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నాగం కుమార్. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగరాజు లబ్ధిదారులు పాల్గొన్నారు.

ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

బోయిన్ పల్లి ప్రభాతవార్త



ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధుల పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలని నిలోజి పల్లి గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో నిరంతరం ప్రజలకు ఇబ్బంది కలగకుండా పరిశుభ్రంగా గ్రామాన్ని ఉంచేందుకు గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో పనిచేస్తున్నామని తెలిపారు. ప్రజలు తమ ఇళ్ల పరిసరాలలో నీరు విలువ ఉంచకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పారిశుద్ధం పై ప్రజలు అవగాహనతో వ్యవహరిస్తే దోమల వ్యాప్తిని మరింత సమర్థవంతంగా అరికట్టవచ్చని సర్పంచ్ అనుముల భాస్కర్ తెలిపారు.

రాష్ట్రపతికి రాఖీ కట్టిన విద్యార్థి

మరిమడ్ల ఏకలవ్య కు అరుదైన గౌరవం.

ప్రభాతవార్త కోనరావుపేట:



ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ మరిమడ్ల పాఠశాలకు అరుదైన గౌరవం దక్కింది.రాష్ట్రపతి భవన్‌లో ఘనంగా జరిగిన రక్షాబంధన్ వేడుకల్లో ఆ పాఠశాల విద్యార్థి పాల్గొని రాష్ట్రపతికి రాఖీ కట్టాడు.పాఠశాలకు చెందిన 7వ తరగతి బిసెక్షన్ విద్యార్థి కే శివ టీజీటీ సంగీత ఉపాధ్యాయుడుతరుణ్ కుమార్ఈ వేడుకలకు హాజరయ్యారు.భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మ కు విద్యార్థి శివ రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాష్ట్రపతి తో కాసేపు ముచ్చటించారు. దేశవ్యాప్తంగాఉన్న 23 ఏకలవ్య పాఠశాలల నుండి ఈ వేడుకల కోసం కేవలం 20 మంది విద్యార్థులను మాత్రమే ఎంపిక చేయగా, అందులో మరిమడ్ల విద్యార్థి ఎంపిక కావడం పాఠశాల చరిత్రలో మరుపురాని ఘట్టంగా నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రామ్ సూరత్ యాదవ్ మాట్లాడుతూ.ఇది తమ పాఠశాలకే కాకుండా యావత్ తెలంగాణకే గర్వకారణమని, విద్యార్థి శివను, ఉపాధ్యాయుడు తరుణ్ కుమార్ ను అభినందించారు. ప్రతి విద్యార్థి కష్టపడి ఇష్టపడి చదివితే గుర్తింపు వస్తుందని అన్నారు.

సర్టిఫికెట్ల జారీలో తీవ్ర జాప్యం

బోయిన్ పల్లి ప్రభాత వార్త :

బోయిన్ పల్లి మండలంలోని రెవెన్యూ కార్యాలయంలో సర్టిఫికెట్ల జారీ విషయంలో తీవ్ర జాప్యం జరుగుతుందని పలువురు విద్యార్థులు, నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు నిరుద్యోగులు గత కొంతకాలంగా ఆదాయ, కుల, నివాస సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేసుకోగా చాలా సమయం పడుతుందని వాపోయారు. అధికారులు దృష్టి సారించి త్వరగా అందేటట్లు నిరంతరం ప్రయత్నం చేయాలని పలువురు తెలిపారు.

వేములవాడ వార్త



ఆలయ అభివృద్ధికి భక్తుల విరాళాలు

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి, విస్తరణ పనులకు భక్తులు ఆదివారం విరాళాలు అందజేశారు. జన్నారం మండలానికి చెందిన గుండ శ్రీనివాస్ రూ.25,116, కొండగట్టు కు చెందిన నడిగొట్టు శకుంతల లక్ష్మణ్ దంపతులు రూ.10,116లను విరాళంగా సమర్పించారు. ఆలయ పిఆర్ఓ పెరుక శ్రీనివాస్‌కు ఈ విరాళం అప్పగించారు. దాతలకు ఆలయ అధికారులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ వేములవాడ పట్టణ ఉపాధ్యక్షునిగా రాజేశం

వేములవాడ, ప్రభాతవార్త:



కాంగ్రెస్ వేములవాడ పట్టణ ఉపాధ్యక్షునిగా గుమ్మడి రాజేశం గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు రాజేశం గౌడ్‌ను కాంగ్రెస్ వేములవాడ పట్టణ ఉపాధ్యక్షునిగా నియమిస్తూ ఆదివారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ సందర్భంగా రాజేశం గౌడ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు తూంమధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు,ప్రజా సమస్యల పరిష్కారానికి తన సాయశక్తుల కృషి చేస్తానని అన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

భక్తుల సౌకర్యార్థం రోడ్డు ,సర్పంచ్ మస్కూరికాశీరాం.

ప్రభాత వార్త కోనరావుపేట



కోనరావుపేట మండల కేంద్రంలోని కొండా మైసమ్మ ఆలయ సీసీ రోడ్డు నిర్మాణ పనులను శనివారం సర్పంచు మస్కూరి కాశీరాం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మంజూరు చేసిన నిధులతో ఈ సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టమన్నారు కొండా మైసమ్మ ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం సీసీ రోడ్డును వేస్తామన్నారు గ్రామ అభివృద్ధి దేయంగా ప్రభుత్వ విప్ సహకారంతో ఎన్నో అభివృద్ధి పనులు చేపడతామని అన్నారుఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జీనుక రేవతి జిల్లా కాంగ్రెస్ నాయకురాలు గోట్టే రుక్మిణి. కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ముదాం ప్రదీప్ వార్డు సభ్యులు నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించిన మంత్రి

ఆలయానికి నిధులు కేటాయింపుకు మంత్రి హామీ

ఆలయానికి మాజీ సర్పంచ్ కృషి మరువలేనిది

మాజీ సర్పంచ్‌ను అభినందించిన మంత్రి

రామగిరి ప్రభాతవార్త



రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి నూతన ఆలయాన్ని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదివారం సందర్శించారు. ఆరున్నర సంవత్సరాల నుండి మాజీ సర్పంచ్ ఓదెలు ఆలయానికి చేస్తున్న కృషి అభినందనీ యమనీ గ్రామాన్ని చల్లగా కాపాడు తండ్రి అని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వేడుకుంటూ 2262 రోజుల నుండి పాదాలకు పాదరక్షలు లేకుండా కొనసాగిన దీక్ష మరువలేనిదని మాజీ సర్పంచి కొండ వేన ఓదెలు యాదవ్ ను మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అభినందించారు.శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయానికి ఫండు కేటాయించి మీకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబును శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ గ్రామ సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్ యాదవ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎల్లే రామ్మూర్తి , మండల బీసీ సెల్ అధ్యక్షులు బండారి సదానందం గ్రామ శాఖ అధ్యక్షులు తీగల సది కొండ వేన ప్రభాకర్ యాదవ్ ఉప సర్పంచ్ యాసం సతీష్, మట్ట రాజ్, తాటి శ్రీనివాస్ వార్డు సభ్యులు గోపాలకృష్ణ, లక్కపురం శ్రీనివాస్, సముద్రాల శ్రీనివాస్ చార్యులు హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

పలు బాధిత కుటుంబాలకు భరోసా కల్పిస్తున్న సుందరం ఫౌండేషన్

నిత్యవసర సరుకులు బియ్యం ఆర్థిక సహాయం అందజేత

రామగిరి ప్రభాతవార్త:



పలు బాధిత నిరుపేద కుటుంబాలకు సుందరం ఫౌండేషన్ ఫౌండర్, మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి పటేల్ భరోసా కల్పిస్తున్నారు. కమాన్‌పూర్ మండలం నాగారం గ్రామపంచాయతీ పరిధిలో నివసించే వొడ్నాల శ్రీనివాస్(డీజే), ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మరియు కమాన్పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని రాంనగర్ కు చెందిన కొత్తపల్లి రాయమల్లు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను సుందరం ఫౌండేషన్ ఫౌండర్, మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి పటేల్ ఆదివారం పరామర్శించి వారికి 25కిలోల బియ్యం మరియు నిత్యావసర సరుకులతో పాటు 2000/ వేల ఆర్థిక సాయం అందజేశారు. అలాగే కమాన్పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని హనుమాన్ నగర్లో నివసించే పేద కుటుంబానికి చెందిన మల్యాల లక్ష్మి ఇల్లు కూలిపోవా వారికి 25 కిలోల బియ్యం నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నాగారం సర్పంచ్ పొనగంటి కుమార్, ఉప సర్పంచ్ వోడ్నాల శ్రీనివాస్, ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కన్నూరి నగేష్, సెక్రటరీ చిప్పకుర్తి అరవింద్, మాజీ వార్డ్ సభ్యులు జంగపల్లి లక్ష్మ ణ్, ఫౌండేషన్ సభ్యులు కావేటి గోపాల కిషన్, చెన్నోజు చంద్రశేఖర్ దండె తిరుపతి, శ్రీ కృష్ణ పరమాత్మ భక్తులు శివ రామకృష్ణ మరియు సాగి ఉపేందర్ రావు, నడిగోట్టు సంపత్, వోడ్నాల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

మేడిపల్లి ఇండస్ట్రియల్ పార్క్ పెన్సింగ్ పనులను అడ్డుకున్న భూ నిర్వాసితులు

పూర్తి నష్టపరిహారం చెల్లించే వరకు పనులను కొనసాగనివ్వం

-భూ నిర్వాసితులు

రామగిరి ప్రభాతవార్త:

రత్నాపూర్ శివారులోని మేడిపల్లి ఇండస్ట్రియల్ పార్క్ పరిధిలో భూ నిర్వాసిత రైతులకు సంబంధించిన భూముల్లో పెన్సింగ్ పనులు చేపట్టడాన్ని ఆదివారం రైతులు అడ్డుకున్నారు. తమకు రావాల్సిన పూర్తి నష్టపరిహారం అందజేసిన తర్వాతే పనులు చేపట్టాలని భూ నిర్వాసితులు డిమాండ్ చేశారు.గతంలో మంత్రి శ్రీధర్ బాబు పర్యటన సందర్భంగా వారం రోజుల్లో భూ సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని, అయితే ఆ హామీ ఇప్పటివరకు అమలు కాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.తమ భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించకుండా, నష్టపరిహారం



చెల్లించకుండా పనులు కొనసాగించడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. మా భూములపై మాకే పూర్తి హక్కు. రైతులకు పూర్తి నష్ట పరిహారం అందే వరకు పెన్సింగ్ పనులను కొనసాగానివ్వమని భూ నిర్వాసితులు స్పష్టం చేశారు. పనులను అడ్డుకున్న వారిలో రైతులు కొండు లక్ష్ మ ణ్,బాద్రపు శ్రీనివాస్, ఊనగొండ మధుకర్, కొప్వూరి సురేష్, పానగంటి ప్రశాంత్, మండల శంకర్, మండల శ్రీనివాస్, బర్ల వెంకన్న, జక్కుల శివ, ఎరుకల బక్కయ్య తదితరులు పాల్గొన్నారు

మైసమ్మ అమ్మవారిని దర్శించుకున్న మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు

రామగిరి ప్రభాతవార్త:

రామగిరి మండలం పన్నూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని సెంటనరీ కాలనీలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు ఆదివారం పర్యటించారు. మార్కెట్ చౌరస్తాలోని శ్రీరామాంజనేయ మేకల మండీ వద్ద గల మైసమ్మ ఆలయాన్ని ఆయన దర్శించుకున్నారు.ఈ ఆలయం ఇటీవల పదవ వార్షికోత్సవం జరుపుకున్న సందర్భంగా మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు అమ్మవారికి టెంకాయ కొట్టి పూజలు నిర్వహించారు అనంతరం శ్రీ రామాంజనేయ మేకల మండి ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్ బాబును



పూలమాలతో శాలువాతో ఘనంగా సన్మానించారు. మంత్రి వెంట మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, సర్పంచ్ చిందం మహేష్, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు ఎల్లే రామ్మూర్తి, మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య, కండె పోషం, ఓరై సది, బత్తిని ఐలయ్య, ఓరై సురేష్, అల్వాల వెంకన్న, అల్వాల తిరుపతి, బనుక అంజయ్య, బత్తిని హరీష్, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ చైర్మన్ ను పరామర్శించిన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి

రామగిరి ప్రభాతవార్త కరీంనగర్‌లోని మెడికవర్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న రామగిరి మండలం సుందిల్ల శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం చైర్మన్ కొరకొప్పుల సత్యనారాయణ గౌడ్‌ను మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ ఆదివారం పరామర్శించారు. అలాగే ఇటీవల అనారోగ్యానికి గురై హైదరాబాదులో చికిత్స పొందిన ముత్తారం మాజీ ఎంపీపీ నాగేనేని జగన్మోహన్ రావు ను మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ పరామర్శించారు.ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని,



త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజా సేవలో చురుగ్గా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ ఉపాధ్యక్షులు ఎల్లే రామ్మూర్తి, సుంద్దిల్ల సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య, మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కండె పోషం తదితరులు పాల్గొన్నారు.

మంథని వార్త



మంథని జేఎన్టీయూలో ప్రశాంతంగా ముగిసిన నీట్ పీజీ ప్రవేశ పరీక్ష

రామగిరి ప్రభాతవార్త:



మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో నీట్ పీజీ ప్రవేశ పరీక్ష పోలీస్ భారీ బందోబస్తు మధ్య ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. పరీక్షను పోలీస్ పహారాలో అత్యంత పకడ్బందీగా నిర్వహించారు. విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించిన తర్వాతే పరీక్ష కేంద్రంలోకి పంపించారు. పరీక్షకు 100 మంది అభ్యర్థులకు గాను, 98 మంది హాజరు కాగా ఇద్దరు గైర్హాజర్ అయినట్లు ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్ తెలిపారు. పరీక్ష కేంద్రానికి విద్యార్థులు ఎవరు ఆలస్యంగా రాలేదని, తిరిగి వెళ్లలేదని ప్రిన్సిపల్ తెలిపారు. పెద్దపల్లి డి సి బి భూక్య రామ్ రెడ్డి గోదావరిఖని ఏసీపి మడత రమేష్, ఎస్ బి ఎసిపి నాగేందర్, మంథని సీఐ బుద్దే స్వామి, రామగిరి తహసిల్దార్ పర్నాంది సుమన్, ఇరువురు పరిశీలకులు ఫ్లయింగ్ స్క్వాడ్ పర్యవేక్షణలో పరీక్ష సజావుగా సాగింది.

మంథని మండల కళాకారుల కమిటీ నియామకం

మంథనిరూరల్ ప్రభాతవార్త:



కళామతల్లి ముద్దుబిడ్డలైన కళాకారులందరూ ఏకమై ఆదివారం మంథని మండల కళాకారుల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, రాష్ట్ర సలహాదారుడు అబ్బిడి రాంరెడ్డి, పెద్దపల్లి జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి పిడుగు శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో ఈ ఎన్నిక జరిగింది.నూతన కమిటీ అధ్యక్షులుగా నాగెల్లి ప్రతాప్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా వేముల లక్ష్ మ్యయ, ప్రధాన కార్యదర్శిగా అమ్మకుంటి మల్లేష్ యాదవ్, కోశాధికారిగా రొడ్డ శ్రీనివాస్, కార్యదర్శులుగా బాస అశోక్ కుమార్ యాదవ్, మూత రమేష్, రొడ్డ రవీందర్, సోదారి శ్రీధర్, మాధవరావు, కిష్టయ్య, కార్యవర్గ సభ్యులుగా కొప్పుల రాజయ్య, గాజుల మల్లేష్, మద్దెల రవిలు ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులందరికీ కళాకారులందరి తరపున శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత

రామగిరి ప్రభాతవార్త రామగిరి మండల నాగ పెళ్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి తమ వంతుగా రాచకొండ వరలక్ష్మి భూమయ్య కుమారుడు రాచకొండ నరేష్ 20116 రూపాయల చెక్కును మాజీ సర్పంచ్ కొండవేన ఓదెలు యాదవ్ ఆలయ కమిటీ చైర్మన్ వేగోళపు శ్రీనివాస్ గౌడ్ ల కు ఆదివారం అందజేశారు. ఆలయ నిర్మాణానికి విరాళాలు అందజేసిన నరేష్ కు వారి కుటుంబ సభ్యులకు ఆలయ కమిటీ తరపున వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా గ్రామ ఆలయానికి దాతలు ఎవరైనా ముందుకు వచ్చి విరాళాలు అందజేయాలని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కార్యదర్శి గండి సత్యనారాయణ, పోలు మల్లయ్య, పల్లెర్ల రాము, మల్యాల శ్రీనివాస్, పొన్నం రవి ,తదితరులు పాల్గొన్నారు.



పేదింటి కల సాకారంమార్కెట్ కమిటీ చైర్మన్ రాములు గౌడ్

పెగడపల్లి, ప్రభాతవార్త:

పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పెగడపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ అన్నారు. సుద్దపల్లి గ్రామానికి చెందిన మమత శ్రీనివాస్ దంపతులకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తికావడంతో ఆదివారం గృహప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించారు.స్థానిక సర్పంచ్ ఐతరవేణి లక్ష్మణ్‌తో కలిసి మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇల్లు లేని నిరుపేద కుటుంబాలను గుర్తించి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తూ సొంతింటి కలను నెరవేరుస్తోందన్నారు.అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. త్వరలోనే సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్



కుమార్ సహకారంతో రెండోవిడతలో మరిన్ని ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కడారి తిరుపతి, ఉప సర్పంచ్ కస్తూరి శ్రీనివాస్, నాయకులు చెట్ల కిషన్, శ్రీరామ్ అంజయ్య, సింగసాని స్వామి, రాచకొండ తిరుపతి, లచ్చయ్య,కాళ్ల ఆశయ్య,కొత్త శ్రీనివాస్,తోట విష్ణు తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపులు..భేఖాతర్

మద్యంఅమ్మకాల నిషేధ తీర్మానం

కొండాపూర్ లో మద్యం అమ్మకాలు గ్రామపంచాయతీ నిబంధన ఉల్లంఘన

ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు ,చర్యలు తీసుకోవాలంటున్న ప్రజలు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

మద్యానికి బానిసలై కుటుంబాలు విచ్ఛిన్నం కాకుండా, యువత మద్యానికి ఆకర్షితులు కాకుండా గ్రామంలో విచ్చలవిడిగా విక్రయిస్తున్న మద్యం అమ్మకాలను అరికట్టేందుకు గ్రామపంచాయతీ పాలకవర్గం గొప్ప నిర్ణయం తీసుకుంది. గ్రామంలో మద్యం విక్రయాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని, అమ్మినవారికి రూ.10 జరిమానా పట్టించిన వారికి రూ.5 వేలు నజరానా ప్రకటిస్తూ సర్పంచ్ వంకాయల గౌతమి ఆధ్వర్యంలో పాలకవర్గం గ్రామస్తుల సమక్షంలో తీర్మానం చేసింది. కానీ బెల్ట్ షాపుల నిర్వాహకులు తీర్మానాన్ని భేఖాతరు చేస్తూ మద్యం అమ్మకాలు చేపట్టిన ఘటన కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. నూతనంగా బాధ్యతలు చేపట్టిన పాలకవర్గం గ్రామంలో మద్యం విక్రయాలు చేపట్టకూడదని, ఏకాభిప్రాయానికి వచ్చి సర్పంచ్ వంకాయల గౌతమి మార్చి 1న గ్రామసభ నిర్వహించి అందరి సమక్షంలో మద్యపాన నిషేధం తీర్మానం ఏకగ్రీవంగా చేశారు. ఈ తీర్మానంలో ఏ ఒక్కరు నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామని తీర్మాన పత్రంలో రాశారు. కాగా గ్రామంలో ఆదివారం పోచమ్మ బోనాల పండుగను పురస్కరించుకొని బెల్ట్ షాపు నిర్వాహకులు మద్యపాన నిషేధం తీర్మానము తుంగలో తొక్కుతూ మద్యం అమ్మకాలను గ్రామంలో చేపట్టారు. నిబంధనల ఉల్లంఘన చేయకూడదంటూ



గ్రామస్తులు నిర్వాహకులను నిలదీసినప్పటికీ అమ్మకాలను ఆపడం లేదంటూ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మద్యం అమ్మకాలు చేపట్టగా మిగతా గ్రామాల్లో సైతం ఇదేవిధంగా మద్యపాన నిషేధం చేసినప్పటికీ అక్కడ నిబంధనల ప్రకారం విక్రయాలు కొనసాగించడం లేదు. ఇక్కడ తిరిగి మద్యం అమ్మకాలు చేపట్టడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపులు నిర్వహించకూడదనే నిబంధన ఉన్నప్పటికీ, అంతేకాకుండా అధిక ధరలకు మద్యం అమ్ముతూ పేదోడి జేబుకు చిల్లులు పాడేలా వ్యవహరిస్తున్న బెల్ట్ షాప్ నిర్వాహకులపై ఎక్సైజ్, పోలీస్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని తుమ్మల బాబు విజ్ఞప్తి చేస్తున్నాడు. ఈ విషయమై సర్పంచ్ వంకాయల గౌతమిని వివరణ కోరగా గ్రామంలో మద్యం అమ్మకాలు చేపడుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని, వెంటనే అమ్మకాలు చేపట్టకుండా నియంత్రించేందుకు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకుంటామన్నారు.

ఎమ్మార్పీఎస్ వేములవాడ మండల అధ్యక్షుడిగా ఎడపల్లి శేఖర్ మాదిగ ఏకగ్రీవ ఎన్నిక

వేములవాడ రూరల్,ప్రభాతవార్త:

వేములవాడ మండల ఎమ్మార్పీఎస్ (మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి) నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సామల్ల ప్రతాప్ మాదిగ సభాధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవునూరి ప్రభాకర్ మాదిగ హాజరై ఎన్నిక ప్రక్రియను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఉమ్మడి మండల అధ్యక్షుడిగా ఎడపల్లి శేఖర్ మాదిగ, అధికార ప్రతినిధిగా సందేల సత్తయ్య మాదిగ, ప్రధాన కార్యదర్శులుగా పొత్తూరి దేవరాజు మాదిగ, గుడిసె అరుణ్ మాదిగలను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా రాగటి మధు, మల్లారం లక్ష్మీరాజం, గొర్రె మైసయ్య బాధ్యతలు స్వీకరించగా, కోశాధికారిగా నేదూరి అనిల్ కుమార్ ఎన్నుకోబడ్డారు. కార్యదర్శులుగా మల్లారం తిరుపతి, కోలపురి రాజమల్లు, జింక శ్రీనివాస్, పొత్తూరి సురేష్, సహాయ కార్యదర్శులుగా సంద్రగిరి హనుమ్య, ఉల్లెందుల నరేష్, ఎడపల్లి గంగరాజు, మ్యాకల శంకర్, గుడిసె నాగరాజు, కార్యవర్గ సభ్యుడిగా లక్కే శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ఎంఎస్పీ మండల అధ్యక్షుడిగా నేదూరి బాబు మాదిగ, అధికార ప్రతినిధిగా గుడిసె శ్రీకాంత్ మాదిగలు ఎంపికయ్యారు.అనంతరం నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవునూరి ప్రభాకర్ మాదిగ



మాట్లాడుతూ, మాదిగల చట్టబద్ధమైన హక్కుల సాధన కోసం గ్రామస్థాయి నుంచి ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేయాలని నూతన కమిటీకి పిలుపునిచ్చారు. అణగారిన వర్గాల సామాజిక, ఆర్థిక సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండాలని, ఎమ్మార్పీఎస్ బలోపేతానికి కార్యవర్గ సభ్యులందరూ సమష్టిగా కృషి చేయాలని సూచిస్తూ నూతనంగా ఎన్నికైన బాధ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నమిలిగొండ శంకర్, గుడిసె మనోజ్ కుమార్, లింగంపల్లి కిరణ్, చంద్రగిరి ప్రశాంత్, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ జింక శ్రీధర్ తో పాటు వివిధ గ్రామాల ఎమ్మార్పీఎస్ నాయకులు, కుల సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలి



కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

వినియోగదారులకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ ఫిరోజ్ బాషా అన్నారు.కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామంలో ఓంకార్ నాన్‌వెజ్ కర్రీ పాయింట్‌ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా, తమ సొంత వ్యాపారాలు ప్రారంభించి, స్వయం ఉపాధి సాధిస్తూ ఆర్థికంగా ఎదగాలన్నారు. యువత కష్టపడి ముందుకు సాగుతూ మంచి మార్గంలో నడవాలని ఆకాంక్షించారు.స్థానికంగా వ్యాపారాలు అభివృద్ధి చెందడం ద్వారా గ్రామంలో ఆర్థిక లావాదేవీలు పెరిగి, మరింత మందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. అనంతరం నిర్వాహకుడు జంగం సంజీవులు అభినందించారు. గ్రామ అధ్యక్షులు దేవయ్య, భైరగోని నందు గౌడ్, ఎక్కలదేవి శ్రీనివాస్, జంగం దయాకర్ ప్రభాకర్ పద్మారావు సునిల్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి వార్త

ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

ధర్మపురి,ప్రభాతవార్త:



ధర్మపురి మున్సిపల్ పట్టణం, 13 వ వార్డు పరిధిలో గల మాదాసు లక్ష్మి చంద్రయ్య నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లు పూర్తి కాగా, ఆదివారం గృహ ప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా 13 వార్డ్ కౌన్సిలర్ చీపిరిశెట్టి రాజేష్ లబ్ధిదారులైన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండలశాఖ ఉపాధ్యక్షులు వేముల రాజేష్,మున్సిపల్ కౌన్సిలర్లు వొజ్జల లక్ష్మణ్,ప్రశాంత్ పాల్గొన్నారు.

రేషన్ కార్డు లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

పెగడపల్లి, ప్రభాతవార్త:



రేషన్‌కార్డు లబ్ధిదారులకు గ్రామ సర్పంచ్ వెల్మ బలరాం రెడ్డి స్మార్ట్ రేషన్ కార్డులను ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ స్మార్ట్‌రేషన్ కార్డుల ద్వారా పేద, అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమపథకాలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని తెలిపారు. గ్రామంలో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ పెంటల తిరుపతి,వార్డు సభ్యులు ఇస్లావత్ శ్రీనివాస్ నాయక్,శ్రీపెల్లి రమాదేవి,వివిధ పార్టీల నాయకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఎస్‌జీటీయూ పెగడపల్లి మండల నూతన కార్యవర్గం ఎన్నిక

పెగడపల్లి, ప్రభాతవార్త:



పెగడపల్లి మండల ఎస్‌జీటీయూ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల అధ్యక్షుడిగా జి. దేవయ్య, ప్రధాన కార్యదర్శిగా జి. తిరుపతి,ఉపాధ్యక్షుడిగా శ్రీధర్ ఎన్నికయ్యారు.మహిళా అధ్యక్షురాలిగా బి. శిరీష,ఉపాధ్యక్షురాలిగా ఏ. కృష్ణవేణి, సంయుక్త కార్యదర్శిగా సయ్యద్ జహరాబేగం ఎంపికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా ప్రవీణ్,విజయ్, మయూరి, వనిత, సమత,ప్రవంతి,స్వప్నలను ఎన్నుకున్నారు. ఈ సందర్భం గా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ.. మండలంలోని ప్రాథమిక పాఠశాలల బలోపేతానికి, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఎన్నికకు సహకరించిన ఎస్‌జీటీయూ బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.నూతన కార్యవర్గానికి రాష్ట్ర అధ్యక్షుడు కర్వేద మహిపాల్‌రెడ్డి, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు విజయేందర్‌రెడ్డి, జగిత్యాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మహేష్ సాగర్ తదితరులు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.ఎన్నికల అధికారులుగా చాట్ల వెంకటేశం,బొల్లం ఆంజనేయులు వ్యవహరించారు. కార్యక్రమంలో వివిధ మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

మెడికల్ షాపులపై నియంత్రనేది!

■అధికారుల పర్యవేక్షణ కరువు..

■ఇష్టారాజ్యంగా మందుల విక్రయాలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలంలో మెడికల్ షాపులు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నా..వాటిపై అధికారుల పర్యవేక్షణ మాత్రం కనిపించడం లేదు.మండల వ్యాప్తంగా అనేక మెడికల్ షాపులు ఉన్నట్లు తెలుస్తోంది.నిబంధనల ప్రకారం మందుల విక్రయాలు జరుగుతున్నాయా? లేదా? అన్నది పరిశీలించాల్సి న అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

■చీటీ లేకుండానే మందులు...

కొన్ని దుకాణాల్లో వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండానే ఇష్టం వచ్చిన మందులు విక్రయిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.ముఖ్యంగా యాంటీబయాటిక్స్, ఇతర కీలక మందుల విక్రయాలపై నిఘా అవసరమని స్థానికులు కోరుతున్నారు.నిబంధనలు గాలికి వదిలేసి మెడికల్ షాపుల్లో తప్పనిసరిగా ఉండాల్సిన ఫార్మసిస్ట్ అందుబాటులో ఉన్నారా? మందుల నిల్వ,గడువు తేదీలు, విక్రయ రికార్డులు సక్రమంగా నిర్వహిస్తున్నారా? అనే అంశాలపై తనిఖీలు జరగడం లేదని ప్రజలు అంటున్నారు.ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్న షాపు యజమానులపై అధికారుల తనిఖీలు కొరవడటం.కొందరు నిర్వాహకులు నిబంధనలను పట్టించుకోవడం లేదని ఆరోపణలు వస్తున్నాయి.దీంతో మందులు కొనుగోలు చేసే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.సంబంధిత అధికారులు మండలంలోని అన్ని మెడికల్ షాపులను తనిఖీ చేసి,నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

■కాలం చెల్లిన మందుల విక్రయం

కాలం చెల్లిన మందులను నిరక్ష్య రాస్యులకు విక్రయించి నిర్వాహకులు సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు వినబడుతున్నాయి.తెలియ వేసుకోవడం వల్ల ప్రాణాలకే ముప్పుగా మారే అవకాశం లేకపోలేదు.కాబట్టి ఇప్పటికైన సంబంది త అధికారులు అనుమతి లేని షాపు నిర్వాహకులపై చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ప్రశ్నిస్తున్న రామగుండం!



కాంగ్రెస్ మూడేళ్ల పాలనపై బీజేపీ ప్రశ్నల వర్షంహామీల అమలేది?.. అభివృద్ధి పనుల పరిస్థితిపై నిలదీప్రజా సమస్యలపై క్షేత్రస్థాయిలో ఉద్యమానికి సన్నద్ధంగోదావరిఖని ,ప్రభాతవార్త: ....కాంగ్రెస్ ప్రభుత్వ మూడేళ్ల పాలనపై రామగుండంలో రాజకీయ వేడి మొదలైంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకు బీజేపీ 'ప్రశ్నిస్తున్న రామగుండం' పేరుతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను బీజేపీ రాష్ట్ర నాయకులు సోమరపు లావణ్య-అరుణ్‌కుమార్ విడుదల చేశారు. ఇకపై నియోజకవర్గంలోని సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, వాటిపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ అవసరమైన చోట ప్రజా ఉద్యమాలు చేపట్టనున్నట్లు ప్రకటించారు.

హామీల అమలేది?

ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మూడేళ్లు పూర్తవుతున్నా వాటిలో అనేకం పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోలేదని బీజేపీ నాయకులు ఆరోపించారు. ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న పాలనలో ప్రజల సమస్యలు మాత్రం పరిష్కారానికి దూరంగా ఉన్నాయని విమర్శించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా ప్రజల ముందుకు తీసుకువచ్చి వాటి అమలు పరిస్థితిని ప్రశ్నిస్తామని తెలిపారు.రామగుండం నియోజకవర్గానికి సంబంధించి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఏమిటి? వాటిలో ఎన్ని అమలయ్యాయి? ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి? అభివృద్ధి పనులకు మంజూరైన నిధులు, చేపట్టిన పనుల పురోగతి ఎం? ప్రజలకు అందాల్సిన మౌలిక వసతులు ఏ స్థాయిలో ఉన్నాయి? వంటి అంశాలపై సమగ్రంగా వివరాలు సేకరించి ప్రభుత్వాన్ని నిలదీస్తామని చెప్పారు.

సమస్యలపై క్షేత్రస్థాయిలో అధ్యయనం

ప్రశ్నిస్తున్న రామగుండం'ను కేవలం రాజకీయ విమర్శల కార్యక్రమంగా కాకుండా ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే వేదికగా నిర్వహించనున్నట్లు నాయకులు వెల్లడించారు. నియోజకవర్గంలోని ప్రతి వర్గం ప్రజలను కలసి వారి సమస్యలను తెలుసుకుంటామని చెప్పారు. స్థానికంగా దీర్ఘకాలంగా పరిష్కారం కాని సమస్యలు, నిలిచిపోయిన అభివృద్ధి పనులు, ప్రభుత్వ పథకాల అమలు తీరు వంటి అంశాలను ప్రజల నుంచి నేరుగా తెలుసుకునే ప్రయత్నం చేస్తామని తెలిపారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, ప్రభుత్వం స్పందించకపోతే వాటి పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలను చేపడతామని స్పష్టం చేశారు.

ప్రశ్నించే హక్కు ప్రజలది

'ప్రశ్నించే హక్కు ప్రజలది.. ప్రజల తరఫున ప్రశ్నించడం మా బాధ్యత' అనే నినాదంతో కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తామని సోమరపు లావణ్య-అరుణ్‌కుమార్ తెలిపారు. అధికారంలో ఉన్న ప్రభుత్వాన్ని ప్రజల సమస్యలపై జవాబుదారీగా నిలపడం ప్రతిపక్షాల బాధ్యత అని పేర్కొన్నారు. రామగుండం అభివృద్ధికి సంబంధించి ప్రజల ఆకాంక్షలను ప్రభుత్వానికి తెలియజేస్తూ, హామీల అమలుపై స్పష్టత కోరుతామని చెప్పారు.

త్వరలో కార్యాచరణ

పోస్టర్ ఆవిష్కరణతో కార్యక్రమాన్ని ప్రారంభించిన బీజేపీ.. తదుపరి దశలో నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో ప్రజలతో సమావేశాలు నిర్వహించేందుకు సన్నద్ధమవుతోంది. సమస్యలను గుర్తించి వాటిని అంశాలవారీగా ప్రభుత్వ ముందుంచడంతో పాటు, అవసరమైన చోట ప్రత్యక్ష ఆందోళనలకు దిగేలా కార్యాచరణ రూపొందించనున్నట్లు నాయకులు తెలిపారు. దీనికి సంబంధించిన పూర్తి కార్యాచరణను త్వరలో ప్రకటిస్తామని వెల్లడించారు.పోస్టర్ ఆవిష్కరణలో బీజేపీ సీనియర్ నాయకులు సుల్వాలక్షి మ్ నర్సయ్య, మహావాది రామన్న, మామిడి రాజేశ్, మాతంగి రేణుక, దాసరి శ్రీనివాస్, పెద్దపల్లి పవన్, శ్రీరాముల సత్యం, బాణాల రంజిత్, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు మచ్చా విశ్వాస్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు చిలుక భారతి, మండల అధ్యక్షులు ఐతే పవన్, మిట్టపల్లి సతీష్ తదితరులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

వస్త్ర వ్యాపార సంఘం అభివృద్ధికి కృషి చేస్తా

ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:వస్త్ర వ్యాపార సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణ వర్తక సంఘం లో జగిత్యాల పట్టణ వస్త్ర వ్యాపార సంఘం నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకార మహోత్సవానికి హాజరై శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజంగి నందయ్య మాజీ మున్సిపల్ చైర్మన్ అడువల జ్యోతి లక్ష్మ ణ్ ,ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కమటాల శ్రీనివాస్ పాల్గొన్నారుఈ సందర్భంగా అధ్యక్షులు ఆకుబత్తిని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సమళ్ల నటశేఖర్,కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.



జిల్లాలో నీట్ పీజీ పరీక్ష ప్రశాంతం

పరీక్ష రాసిన 1471 మంది34 మంది గైర్హాజరు

పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం



కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త : జిల్లాలో నిర్వహించిన నీట్‌పి జి -2026 పరీక్ష ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది. పరీక్ష నిర్వహణను ఆదివారం కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం సంయుక్తంగా పర్యవేక్షించారు. జిల్లాలోని తిమ్మాపూర్ మండలం వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలో పరీక్షా కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ పోలీస్ కమిషనర్ ఏర్పాట్లు, భద్రతా చర్యలను పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థుల ప్రవేశం, భద్రతా తనిఖీలు, సీసీ కెమెరాల పర్యవేక్షణ, బయోమెట్రిక్ ధృవీకరణ, తాగునీరు, విద్యుత్ సరఫరా, వైద్య సదుపాయాలు, పారిశుద్ధ్య నిర్వహణ తదితర అంశాలను సమీక్షించారు.పరీక్ష సజావుగా జరిగేలా పోలీసు శాఖ ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయగా, ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో ప్రశాంత వాతావరణం నెలకొనేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేశాయి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ నీట్ పిజి పరీక్ష నిర్వహణలో భాగస్వాములైన అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయడం వల్ల నీట్ పరీక్ష విజయవంతంగా పూర్తయిందని తెలిపారు. పరీక్ష సజావుగా సాగేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టామని చెప్పారు.పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ పరీక్ష పారదర్శక నిర్వహణకు అవసరమైన అన్ని భద్రతా చర్యలు చేపట్టామని, విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా పరీక్షలు రాసేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు.జిల్లాలోని మొత్తం 7 పరీక్షా కేంద్రాల్లో 1505 మంది అభ్యర్థులకు గాను 1471 మంది హాజరుకాగా, 34 మంది గైర్హాజరయ్యారు.పరీక్ష నిర్వహణలో జిల్లా విద్యాశాఖ అధికారులు, పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, పోలీసు అధికారులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రపతికి రాఖీ కట్టిన విద్యార్థి

-మరిమడ్ల ఏకలవ్యకు అరుదైన గౌరవం



ప్రభాతవార్త కోనరావుపేట మరిమడ్ల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలకు అరుదైన గౌరవం దక్కింది. రాష్ట్రపతి భవన్‌లో ఘనంగా జరిగిన రక్షాబంధన్ వేడుకల్లో ఆ పాఠశాల విద్యార్థి పాల్గొని రాష్ట్రపతికి రాఖీ కట్టాడు.పాఠశాలకు చెందిన 7వ తరగతి బిసెక్షన్ విద్యార్థి కే శివ టీజీటీ సంగీత ఉపాధ్యాయుడుతరుణ్ కుమార్ఈ వేడుకలకు హాజరయ్యారు. గౌరవనీయ భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్మ కు విద్యార్థి శివ రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాష్ట్రపతితో కాసేపు ముచ్చటించారు.దేశవ్యాప్తంగాఉన్న 23 ఏకలవ్య పాఠశాలల నుండి ఈ వేడుకల కోసం కేవలం 20 మంది విద్యార్థులను మాత్రమే ఎంపిక చేయగా, అందులో మరిమడ్ల విద్యార్థి ఎంపిక కావడం పాఠశాల చరిత్రలో మరుపురాని ఘట్టంగా నిలిచింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రామ్ సూరత్ యాదవ్ మాట్లాడుతూ.. ఇది తమ పాఠశాలకే కాకుండా యావత్ తెలంగాణకే గర్వకారణమని,వి ద్యార్థి శివను, ఉపాధ్యాయుడు తరుణ్ కుమార్‌ను అభినం దించారు. ప్రతి వి ద్యార్థి కష్టపడి ఇష్టపడి చదివితే గుర్తింపు వస్తుందని అన్నారు.



చేయూత పెన్షన్ దరఖాస్తుల గడువు పొడిగించాలి

-తుమ్మల శ్రీనివాస్ రావు

బయ్యారం,ప్రభాతవార్త,ఆగస్టు30:

చేయూత పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకునే వారికీ గడువును మరికొంతకాలం పొడిగించాలని బీజేపీ పార్టీ జిల్లా సెల్ కన్వీనర్ తుమ్మల శ్రీనివాస్ రావు ప్రభుత్వాన్ని కోరారు.నేటితో దరఖాస్తులు స్వీకరణ పూర్తి అవుతున్న నేపథ్యంలో దరఖాస్తు గడువు మరికొంత కాలం పొడిగించాలన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా పలువురు అర్హులు పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోలేకపోయారని శ్రీనివాస్ రావు అన్నారు.సాంకేతిక సమస్యలు,అవగాహన లేమి, అవసరమైన ధ్రువపత్రాల సమీకరణలో



జాప్యం వంటి కారణాలతో కొందరు అర్హులు దరఖాస్తు చేయలేకపోయే అవకాశం ఉందని పేర్కొన్నారు.అర్హులు అవకాశం కోల్పోకుండా ప్రభుత్వం దరఖాస్తుల గడువును పొడిగించాలని తుమ్మల విజ్ఞప్తి చేశారు.పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం మరికొన్ని రోజులు కల్పిస్తే వితంతువులు,దివ్యాంగులు, ఒంటరి మహిళలు తదితర అర్హులకు ప్రయోజనం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వం స్పందించి గడువును పొడిగించాలని తుమ్మల శ్రీనివాస్ రావు ప్రభుత్వాన్ని కోరారు.

మాస్టర్ అథ్లెటిక్స్‌లో సత్తా చాటిన చిన్నగూడూరు పీఈటీ జక్కి నాగేశ్వర్

-100 మీటర్ల పరుగులో

సిల్వర్, లాంగ్ జంప్‌లో బ్రాంజ్‌మాస్టర్

చిన్నగూడూరు,ఆగస్టు30.ప్రభాతవార్త:



స్పోర్ట్స్ అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆఫ్ సీజన్ మీట్ 2026 పోటీలు శనివారం హైదరాబాద్‌లోని జింఖానా గ్రౌండ్‌లో ఘనంగా జరిగాయి.ఇందులో భాగంగా నిర్వహించిన 50 సంవత్సరాల ఏజ్ గ్రూప్ విభాగంలో మహబూబాబాద్ జిల్లా తరఫున చిన్నగూడూరు ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు జక్కి నాగేశ్వర్ పాల్గొని 100 మీటర్ల రన్నింగ్ పోటీలో ద్వితీయ స్థానం సాధించి సిల్వర్ మెడల్, లాంగ్ జంప్‌లో తృతీయ స్థానం సాధించి బ్రాంజ్ మెడల్ కైవసం చేసుకున్నారు.ఈ బహుమతులను మాస్టర్ అథ్లెటిక్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మర్రి లక్ష్మారెడ్డి, దేవేందర్ రెడ్డిల చేతుల మీదుగా అందుకున్నారు.పతకాలు సాధించిన నాగేశ్వర్‌కు మహబూబాబాద్ జిల్లా మాస్టర్ అథ్లెటిక్ అసోసియేషన్ బాధ్యులు తులసి పద్మావతి,ఎంఈఓ,ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియజేశారు.

అభివృద్ధి పనులకు పెద్దపీట

-9వ వార్డులో డ్రైనేజీ పనులు ప్రారంభం

మరిపెడ,ఆగస్టు30,ప్రభాతవార్త:



మరిపెడ పట్టణంలోని 9వ వార్డు పరిధిలో సైడ్ డ్రైనేజీ పనులను ఆదివారం మున్సిపల్ చైర్‌పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి ప్రారంభించారు. వార్డులో డ్రైనేజీ సమస్యకు పరిష్కారం చూపేలా పనులను చేపట్టినట్లు తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ గుగులోత్ నీలా లచ్చిరాం,కాంగ్రెస్‌పార్టీ పట్టణ అధ్యక్షుడు పానుగోతు రాంలాల్, 9వ వార్డు అధ్యక్షుడు గంధసిరి సోమన్న,అలువాల ఉపేందర్ ప్రజాపతి,షేక్ ఆష్టల్,గంధసిరి భిక్షపతి, చెన్నూరు మహేష్,కారంపూడి ఉపేందర్,యాకుబ్ జానీ,దూగుంట్ల వెంకన్న,పాషా, కుమార్,కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి బియ్యం పంపిణి

చెన్నారావుపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త

మండలంలోని జల్లి గ్రామంలో మృతురాలి కుటుంబానికి దాతలు బియ్యం పంపిణి చేశారు. గ్రామానికి చెందిన గట్ల మనెమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. ఈ మేరకు మాజీ ఎంపిపి జక్క అశోక్ ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ యాట సుధాకర్ సహకారంతో స్థానికులు యాభై కిలోల బియ్యాన్ని అందించి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పోచమ్మ కాలనీవాసులు సంగెం రమేష్, సముద్రాల భిక్షపతి, వర్రె రమేష్, ఎండి.అక్బర్, ఎండి.షాజాహాన్, దొంతరబోయిన రాజేందర్ తదితరులు ఉన్నారు.

మండల స్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడా ఎంపిక పోటీలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

మండల విద్యాధికారి కొమురయ్య



రామగిరి ప్రభాతవార్త రామగిరి మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడా ఎంపిక పోటీలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల చైర్మన్, విద్యాధికారి ఎలగందుల కొమురయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రామగిరి మండలం పన్నూరు గ్రామపంచాయతీ పరిధిలోని మంథని జేఎన్టీయూ కళాశాలలో సెప్టెంబర్ 1వ తేదీన బాలికలు, 2 తేదీ న బాలురకు ఉదయం 9:00 గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో మండలంలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాల విద్యార్థులు పాల్గొనవచ్చని తెలిపారు. ఈ పోటీలలో అండర్ 14 మరియు అండర్ 17 బాల బాలికలకు కబడ్డీ.ఖో ఖో.వాలీబాల్ ఎంపికల పోటీలను నిర్వహించడం జరుగుతుందని ఇందులో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను డివిజన్ స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.అండర్ 14 విద్యార్థులు 1 1 2013 తరువాత . అండర్ 17 విద్యార్థులకు 1 1 2010 తరువాత జన్మించిన వారై ఉండాలని ఆయన తెలిపారు.ఈ పోటీలకు హాజరయ్యే విద్యార్థు తమ వెంట దరఖాస్తు ఫారం, ఆధార్ కార్డు, జిరాక్స్ స్టడీ సర్టిఫికేట్, ఒక ఫోటో అలాగే లంచ్ బాక్స్ కుడ తీసుకొని రాగలరని, అదనపు సమాచారం కోసం మండల స్థాయి ఎస్జీఎఫ్ కన్వీనర్ పిడి కే, సతీష్ 9494729515, కజాబి 99852039041. వి.శ్రీనివాస్ 8985424911 ల ను సంప్రదించగలరనీ పేర్కొన్నారు.

పెద్ది సుదర్శన్ రెడ్డి అస్థికలు గోదావరిలో నిమజ్జనం

-హాజరైన కుటుంబ సభ్యులు పార్టీ శ్రేణులు

నల్లబెల్లి, ఆగస్టు 30, ప్రభాతవార్త

నర్సంపేట మాజీ ఎమ్మెల్యే తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు. దివంగత పెద్ది సుదర్శన్ రెడ్డి అస్థికలను ఆదివారం భద్రాచలం పుణ్యక్షేతంలోని గోదావరి తీరాన ప్రత్యేక పూజలు నిర్వహించి పుణ్య గోదావరిలో హస్తికల నిమజ్జన కార్యక్రమాన్ని చేపట్టారు. పెద్ది సుదర్శన్ రెడ్డి అస్థికలను కుటుంబ సభ్యుల తో పాటు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని పెద్ది అమరహై అని నినాదాలు చేశారు. గోదావరి ఒడ్డున అర్చకులు వేదమంత్ర ఉచ్చరణతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుమారుడు నిదర్శన్ రెడ్డి అస్థికలకు పూజలు నిర్వహించగా పెద్ది సతీమణి స్వప్న సుదర్శన్ రెడ్డి. కూతురు ధర్మిష్టా కుటుంబ సభ్యులు సైతం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పుణ్య గోదావరిలో నిమజ్జన కార్యక్రమాన్ని చేపట్టారు. పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యుల రోదనలు పలువురిని కంటతడి పెట్టించాయి. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ది అభిమానులు కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎంఆర్‌పిఎస్ కార్యకర్తలు ఐక్యతను చాటుకోవాలి

చెన్నారావుపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త

ఎంఆర్‌పిఎస్ నాయకులు ఎల్లప్పుడు ఐక్యతను చాటుకోవాలని ఉసర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు అలువాల శ్రీనివాస్ అన్నారు. ఎంఆర్‌పిఎస్ నూతన మండల కమిటి ఎన్నికల సన్నాహక సమావేశం దళితరత్న అవార్డు గ్రహిత కల్లెపల్లి ప్రణయ్‌దీప్ ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కమిటీ ఎన్నికలు ఈ నెల 3న నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎంఆర్‌పిఎస్ వ్యవస్థను మరింత పటిష్టం చేయడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఎలాంటి విభేదాలు ఉన్నా పక్కనపెట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మంచాల సదయ్య, పరికి నవీన్, మేకల సదయ్య తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం మండల ఫెర్టిలైజర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

-అధ్యక్షులుగా సూరం సుధాకర్ రెడ్డి ఏకగ్రీవం

బయ్యారం,ప్రభాతవార్త,ఆగస్టు30:

బయ్యారం మండల ఫెర్టిలైజర్ అసోసియేషన్ నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.బయ్యారం రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు.బయ్యారం మండల ఫర్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్షులుగా సూరం సుధాకర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా బాధవత్ వెంకన్న,కోశాధికారి బుర్ర సతీష్,సహాయ కార్యదర్శి కొండ్రేడ్డి ప్రమోద్ రెడ్డి, ఉపాధ్యక్షులు వేముల కళింగ రెడ్డిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సూరం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ..బయ్యారం మండల ఫర్టిలైజర్ అసోసియేషన్ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు.వ్యాపారుల సమస్యలను సమన్వయం చేసుకుంటూ ఫర్టిలైజర్ అసోసియేషన్ ను మరింత బలోపేతం చేయడం నూతన కమిటీ ప్రధాన లక్ష్ ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో బొమ్మాశెట్టి శేషగిరి,క్రాంతి,మీరా, రంజాన్,ఇస్మాయిల్,శ్రీ రామ్,బాషా, శివ,ఈశ్వర్,నర్సింగ్ నాగయ్య,నవీన్, విష్ణు,నాగరాజు,బిజ్జా కనకయ్య,శ్రీ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూటీఎస్ కార్యవర్గంలో మరిపెడ మండల ఉపాధ్యాయులకు చోటు

మరిపెడ,ఆగస్టు30.ప్రభాతవార్త:

పీఆర్టీయూటీఎస్ మహబూబాబాద్ జిల్లా నూతన కార్యవర్గంలో మరిపెడ మండలానికి చెందిన పలువురు ఉపాధ్యాయులకు చోటు దక్కింది. జిల్లా మహిళా అసోసియేట్ అధ్యక్షురాలిగా పి.సరోజ,జిల్లా ఉపాధ్యక్షులుగా గుర్రం వెంకన్నగౌడ్,జిల్లా కార్యదర్శిగా వేల్పుల వెంకటయ్య ఎంపికయ్యారు.ఈ సందర్భంగా పీఆర్టీయూటీఎస్ మరిపెడ మండల అధ్యక్షుడు కీసర రమేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. జిల్లా కార్యవర్గంలో తమ మండల ఉపాధ్యాయులకు అవకాశం కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నూతన కార్యవర్గం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని తెలిపారు. తమ ఎంపికకు సహకరించిన మరిపెడ మండల, జిల్లా శాఖ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా ఎంపికైన వారిని పీఆర్టీయూ బాధ్యులు రాంమోహన్,లింగయ్య, యాకయ్య,దత్తప్రసాద్, కృష్ణారెడ్డి,రవి, వెంకన్న,శ్రీను, విజయ్,విశ్వనాథం,రజిత,కవిత, రమ తదితరులు అభినందించారు.

ఎమ్మెల్యే దొంతిని కలిసిన పద్మశాలి సంఘం బాధ్యులు

నర్సంపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త

ఇటీవల నర్సంపేట పట్టణ పద్మశాలి సంఘ ఎన్నికల్లో ఏకగ్రీవంగా అధ్యక్షులుగా ఎన్నికైన కుచన రవీందర్, ప్రధాన కార్యదర్శి పెండెం భాస్కర్, కోశాధికారి గాజుల రాములతో పాటు నర్సంపేట పట్టణ పద్మశాలి సంఘం బాధ్యులు నేడు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి త్వరలో జరగబోయే ప్రమాణ స్వీకారానికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని ఆహ్వానించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన పట్టణ పద్మశాలి సంఘ బాధ్యులను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన పద్మశాలి సంఘ బాధ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని, అదే విధంగా పద్మశాలి సంఘాన్ని కుల బాంధవుల సహాయ సహకారాలతో అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

వేంనరేందర్‌రెడ్డిని కలిసిన షాన్ మూవీ హీరో భూష కుమార్‌యాదవ్

నర్సంపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త

రాజ్యసభ సభ్యులు, ప్రభుత్వ ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి నివాసంలో నర్సంపేట ప్రాంతానికి చెందిన ´షాన్ మూవీ హీరో భూష కుమార్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా గతంలో అర్పణపల్లి గ్రామం పరిసర ప్రాంతాల్లో, అలాగే తీగలవేణి ప్రాంతంలో షాన్ సినిమా షూటింగ్ జరిగిన విషయాన్ని గుర్తుచేసుకున్నారు.అవకాశం లభిస్తే భవిష్యత్‌లో మరోసారి తమ గ్రామం, నర్సంపేట ప్రాంతంలో సినిమా షూటింగ్ నిర్వహించాలని భూష కుమార్ యాదవ్ ఆత్మీయంగా కోరారు.నర్సంపేట ప్రాంతంలోని ప్రకృతి అందాలు, గ్రామీణ వాతావరణం సినిమా షూటింగ్‌లకు అనుకూలంగా ఉండటంతో పాటు, స్థానిక ప్రతిభకు కూడా మంచి అవకాశాలు లభిస్తాయని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.నర్సంపేట ప్రాంతానికి చెందిన కళాకారులు, యువ ప్రతిభకు మరిన్ని అవకాశాలు రావాలని కోరుకుందాం.